18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 11 మార్చి 2025 | పేజీలు 15

## బీసీల సమస్యలపై
# అసెంబ్లీలో ఎమ్మెల్యే గళం

### గత ప్రభుత్వంలో బీసీలను పట్టించుకున్న పాపానపోలేదు

**సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పించండి**

**బీసీలకు మరిన్ని రుణాలు ఇవ్వాలంటూ విజ్ఞప్తి**

**ఎమ్మెల్యే సునీతను అభినందించిన స్పీకర్ రఘురామకృష్ణంరాజు**



రామగిరి మేజర్ న్యూస్ : బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల మీద రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో గళం విప్పారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమెకు అవకాశం రాగా బీసీల సమస్యల్ని

మిగతా 2లో



ఆ ప్రాంతంలో ఆయన్ను అడిగేవారు నిలదీసేవారు లేడనుకున్నాడేమో. ఎక్కడ ఏమి చేసినా తన దౌర్జనమే చెల్లుబాటు అవుతుందని భావించాడో మరి ఏమో. షరా మామూలుగానే తన కబ్జాల దృష్టిని మార్చుకోలేదట మాధవయ్య. ఎక్కడ చూసినా అదే పంథాతో స్థానికులను భయబ్రాంతులకు గురి చేయడమే కాకుండా ఆయనకు సంబంధమే లేని ఓ షాపు రూమును తన పరం చేసుకునేందుకు మళ్లీ కబ్జా రాయుడి అవతారం ఎత్తాడని తెలిసింది.

**అనంతపురం, మేజర్ న్యూస్**


# మారవా మాధవయ్య!

02

- నగరంలో షాపు రూమ్ కబ్జాకు ప్రయత్నాలు
- పోలీసులను ఆశ్రయించిన అగ్రిమెంట్ లీజుదారుడు
- ఆ దౌర్జన్యపరుడి నుండి కాపాడాలని పోలీస్ అధికారులకు విన్నపాలు

### అసలు ఎవరీ మాధవయ్య
### ఏంటి ఆ కథ!!

సోమవారం పోలీసు ఉన్నతాధికారులకు గ్రీవెన్స్‌లో ఓ బాధితుడు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో ఆ వివరాలు ఇలా వెలుగులోకి వచ్చాయి.. అనంత నగర నడిబొడ్డున హరిహర దేవాలయం సమీపంలో మాధవయ్య అనే వ్యక్తి ఓ అపార్ట్మెంట్లో నివసిస్తున్నాడు. అదే అపార్ట్మెంట్లో ఈయన ఆ ప్లాట్ కొనక ముందు నుండే కింద వైపు ఖాళీగా ఉన్న ఆ షాపును తన పరం చేసుకోవడానికి కాదు కాదు యథేచ్చగా కబ్జా చేసుకోవడానికి పన్నాగం పన్నాడు.



కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్న ఆ షాప్ రూమ్ ఇదే

### కమనీయం లక్ష్మీ నరసింహుడి కళ్యాణోత్సవం

05



## శ్రీమద్ ఖాద్రీ నృసింహుని
# ధ్వజారోహణ

**పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**

కదిరి, మేజర్ న్యూస్: ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం ఆలయంలో ఆలయ అర్చకులు ధ్వజారోహణం పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే ఆలయంలో ఆలయ నిత్య కైంకర్య విధులు, యాగశాల ప్రవేశం, వస్తుపూజ, వస్తు హెూమం, ఆలయ వాస్తు శుద్ధి, గరుడ అంగ హెూమం, అకల్మష హెూమం, గరుడపట ప్రతిష్ట హెూమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు. శ్రీవారి మండపం

మిగతా 4లో

# అరే శ్యామ్.. ఏ క్యాహై !

- విరివిగా పోలీసు అధికారుల పేర్లు వాడకం
- ఆ ఇనిస్టిట్యూట్ ఓ ఉద్యోగాల కర్మాగారమంటూ అవే అవాక్కులు
- నిబంధనల విరుద్ధంగా ఫీజుల వసూళ్లలో పై చేయి
- నిరుద్యోగులతో రూ.లక్షల్లో దోపిడీ
- కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహారం

04

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో
# పనిచేయని ఏసీలు

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

**తీవ్ర అవస్థలు పడుతున్న రోగులు, చిన్నారులు**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**




ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఒకే ఒక జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి కూతవేటు దూరంలో ఉంది. కానీ ఇక్కడి రోగుల బాధలు వర్ణనాతీతంగా మారాయి. రోజురోజుకు పెరికిపోతున్న వాతావరణ వేడి కారణంగా సాధారణ ప్రజల పరిస్థితి రోజురోజుకు తీవ్ర ఇబ్బందికరంగా మారిన నేపథ్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యంత కీలకమైన విభాగాలలో ఏసీలు పనిచేయక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉన్నతాధికారులకు ఏసీలు పనిచేయడం లేదని నివేదికలు అందించిన వారు కేవలం చోద్యం చూడడం తప్ప ఏమీ చేయని దయనీయ పరిస్థితి నెలకొంది. వీటికి సంబంధించి ఎవరికి వారు యమునా తీరుగా వ్యవహరిస్తున్నారు. వీటికి సంబంధించి మరమ్మతుల కోసం భారీ ఎత్తున నిధులను వెచ్చించి కేవలం అవి దిష్టిబొమ్మలుగానే తయారయ్యాయి.

### ప్రధాన విభాగాలలో పని చేయని ఏసీలు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగాలలో కనీస సౌకర్యాలు కరువైన నేపథ్యంలో వాటిపై చొరవ చూపాల్సిన

మిగతా 2లో

## తాడిపత్రిలో గ్రానైట్ పరిశ్రమకు
# పునరుజ్జీవం కల్పించండి..!

**అసెంబ్లీలో తన వాణి వినిపించిన తాడిపత్రి ఎమ్మెల్యే జేసి. అస్మిత్ రెడ్డి**



తాడిపత్రి మేజర్ న్యూస్: రాష్ట్రంలోనే గ్రానైట్ పరిశ్రమకు పేరుగాంచిన తాడిపత్రిలో మూతపడ్డ ఆ పరిశ్రమకు పునరుజ్జీవం కల్పించి ఆదుకోవాలని తాడిపత్రి ఎమ్మెల్యే జే.సి. అస్మిత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం అసెంబ్లీలో జీరో ఆ అవర్ లో తాడిపత్రి ప్రాంతంలో మూతపడ్డ గ్రానైట్ పరిశ్రమ అంశాన్ని సభా దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రానైట్ పరిశ్రమకు తాడిపత్రి ప్రాంతం పెట్టింది పేరు అన్నారు. సాగునీరు, తాగునీరు కరువైన సమయంలో తాడిపత్రి నియోజకవర్గంలో దాదాపు 1800 దాకా గ్రానైట్, నల్ల బండల పరిశ్రమలు ఏర్పడ్డాయన్నారు. ముడి సరుకు దరిదాపుల్లో అందుబాటులో లేకపోయినప్పటికీ వందలాది కిలోమీటర్ల దూరం నుండి ముడి సరుకును దిగుమతి చేసుకొని నాపరాళ్ల ఉత్పత్తిని

మిగతా 3లో

## గర్భిణులు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలి

**రాకెట్ల పిహెచ్సిలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గర్భవతులు రక్తహీనత నిర్మూలనకు పోషక విలువలతో కూడిన తాజా ఆకుకూరలు, కూరగాయలతో మిళితమైన ఆహారాన్ని భోజనంగా తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. సోమవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, సి హెచ్ ఓ నాగ రంగయ్య గర్భవతులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. గర్భవతులు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కాన్పు సమయానికి 12 గ్రాముల రక్తం ఉండేలా అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాల వలన చిన్న వయసులోనే గర్భం దాల్చి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని గుర్తు చేశారు. దీంతో తల్లులలో డిప్రెషన్, రక్త పోటు, మధుమేహం, గుర్రపు వాతం లాంటి అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. అంతేకాకుండా తక్కువ బరువుతో శిశువు జన్మించడం, మృత శిశువు పుట్టడం లాంటివి తలెత్తుతాయని వివరించారు. వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా గర్భిణీ స్త్రీలు అవసరమైన జాగ్రత్తలు అనుసరించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, స్వర్ణలత, సిహెచ్ఓ, ఏఎన్ఎం, స్టాఫ్ నర్సులు, ఎల్టి ఫార్మాసిస్ట్ పాల్గొన్నారు.

## భేల్ ఇన్ఫ్రా ప్రాజెక్టు ఆధ్వర్యంలో గర్భిణులకు భోజన వసతి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గర్భిణీలు సుఖ ప్రసవంతో పాటు తల్లి, శిశువు సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండాలంటే తాజా ఆకుకూరలు, కూరగాయలు, గుడ్డు, మాంసం, పళ్ళు తరచూ భుజించాలని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు . మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత, మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా హాజరైన గర్భవతులకు భేల్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు రాకెట్ల రమేష్, చంద్రశేఖర్ గర్భిణీలకు చికెన్, పలావ్ అన్నంతో కూడిన భోజనం వడ్డించారు. గర్భవతులకు భోజనం ఏర్పాటు చేసిన భేల్ ఇన్ఫ్రా ప్రాజెక్టు యాజమాన్యానికి వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్నహోబిలం ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ ఎం అశోక్ కుమార్, దయ్యాల నాగరాజు, వేణు, గణేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## మారవా మాధవయ్యా!

▸▸ మొదటి పేజీ తరువాయి




అందులో భాగంగానే ఆ షాపుపై తనకు ఎలాంటి హక్కు లేదని తెలిసినప్పటికీ ఆ షాపును అగ్రిమెంట్ చేసుకున్న వారిని నిత్యం భయ పెడుతూ ఎవరు షాపు రెంటుకు రాకుండా లేనిపోని అనుమా నాలను సృష్టిస్తూ వెళ్లగొట్టడమే కాకుండా అర్హులైన ఆ షాపు అగ్రిమెంట్ దారులను సైతం భయపెడుతూ ఉండడంతో ఏమి పాలు పోనీ బాధితులు సోమవారం దిక్కు తోచని స్థితిలో పోలీస్ ఉన్నతాధికారులను ఆశ్రయిం చారు. అక్కడ జరిగిన ప్రతి సంఘటనను, దౌర్జన్య పరుడి నుండి ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు పూస గుచ్చినట్లుగా వివరిం చడంతో బాధితుని ఫిర్యాదును స్వీకరించి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. మరి అక్కడ జరుగుతున్న ఆ దౌర్జన్యకాండపై మారని మాధవయ్య తీరుపై పోలీస్ అధికారులు మరింత నిశిత పరిశీలన చేసి మరోసారి ఇతని నుండి ఎవరికి ఎలాంటి హాని జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

## బీసీల సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే గళం

▸▸ మొదటి పేజీ తరువాయి

సభ దృష్టకి తీసుకెళ్లారు. ముందుగా బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి 47వేల కోట్లకు పైగా నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ లకోసం ప్రకటించిన ప్రత్యేక రక్షణ చట్టాన్ని అమలుచేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో బీసీ విద్యార్థుల కోసం స్కూల్స్, హాస్టల్స్ ఏర్పాటు చేశారన్నారు. ఇందులో భాగంగా మా సొంత మండలంలోని నసనకోట సమీపంలో రాష్ట్రంలోనే ఆదర్శంగా ఎంజేపీ బాలికల పాఠశాల నిర్మించారని.. ఇప్పుడు ఆ పాఠశాలను జూనియర్ కళాశాలకు కూడా అప్ గ్రేడ్ చేసింనందుకు ధన్యవాదాలు తెలిపారు. గత 5ఏళ్ల వైసీపీ పాలనలో ప్రభుత్వం హాస్టల్స్, స్కూల్స్ పరిస్థితిని గాలికి వదిలేసిందన్నారు. బీసీ హాస్టల్స్, ఎంజేపీ, మోడల్ పాఠశాలల్లో విద్యార్థులకు తగినన్ని బాత్ రూమ్ లు, టాయిలెట్స్ లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. చెన్నేకొత్తపల్లి బీసీ బాలుర హాస్టల్, పేరూరు ఎంజేపీ బాలుర పాఠశాల, కనగానపల్లి మోడల్ పాఠశాలల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉందన్నారు. చెన్నేకొత్తపల్లి బీసీ బాలుర హాస్టల్ లో తగినన్ని బాత్ రూమ్ లు, టాయిలెట్స్ లేక హాస్టల్ గోడ దూకి బయటకు వెళ్తున్నారని.. పక్కనే రైల్వే ట్రాక్ ఉండడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అలాగే వంట గదులు నిర్మించాలని కోరారు.

రామగిరి మండలకేంద్రంలో కొత్త బీసీ హాస్టల్ భవనంతో పాటు కొన్ని సమస్యల్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. వెనుకబడిన అనంతపురం జిల్లాలో పేద విద్యార్థులు చదువుకునేందుకు ఇంకా ఎక్కువ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు గత ఐదేళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ రుణాలు ఇస్తున్నారన్నారు. అయితే మా ప్రాంతంలో బీసీలు ఎక్కువగా ఉన్నారని... వారిలో కొందరికే రుణాలు వచ్చాయన్నారు. రుణాల సంఖ్యను మరింత పెంచాలని సంబంధితశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సునీత మాట్లాడిన అంశాల మీద స్పీకర్ రఘురామకృష్ణంరాజు అభినందించారు. ఏ అంశం గురించి మాట్లాడాలో ఏ సమస్య ఉందన్నది వాటి గురించి సమయం వృథా చేయకుండా చక్కగా వివరించారని కొనియాడారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పనిచేయని ఏసీలు

▸▸ మొదటి పేజీ తరువాయి

అధికార యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుంది. వారు తమ క్యాబిన్లలో ఆధ్యాత్మికమైన వసతుల కల్పనలో మునిగి తేలుతు న్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగుల కు కనీస సౌకర్యాలు కల్పించాలన్న ఇంగిత జ్ఞానం కూడా లేకుండా అవసరం లేకపోయినా ప్రభుత్వ డబ్బులు వృధా చేస్తున్నారని అక్కడి వైద్యులే బహి రంగంగా వారిపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఏఎంసి, బ్లడ్ బ్యాంక్, పీడియాట్రిక్ వార్డ్ వంటి అత్యవసర వైద్య విభాగాలలో కనీసం ఏసీలు పనిచేయక అక్కడి రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆయా విభాగాలలో పెద్ద సంఖ్యలో ఏసీలు ఉన్న అవి కేవలం దిష్టిబొమ్మలాగా తయారయ్యాయి. కనీసం వాటికి మరమ్మతులు చేయించాలన్న ఇంగిత జ్ఞానం కూడా లేకుండా రోగుల బాధలను చెవికి కూడా వేసుకోలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో అధికార యంత్రాంగం ఉన్నారు.

**వైద్యుల తీవ్ర విమర్శలు :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా అత్యవసర వైద్య విభాగాలలో సేవలు అందించే వైద్యులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఏసీలు పనిచేయకపోవడంపై తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. రోగులకు సకల సౌకర్యాలను కల్పించాల్సిన ఉన్నతాధికారులు తమకు అనుకూలమైన వ్యవహారాలలో మాత్రమే ఇష్టానుసారంగా వ్యవహరించి రోగుల సౌకర్యాలను పెడ చెవిన పెడుతున్నారంటూ విమర్శిస్తున్నారు. కనీసం వారికి రోగులకు సౌకర్యాలు కల్పించాలన్న చిత్తశుద్ధి కూడా లేకుండా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆయా విభాగాలలో వెంటిలేటర్లు కూడా పనిచేయడం లేదని అసలే వేసవికాలం కావడంతో క్యాజువాలిటీలో ఉండాలన్న తీవ్ర అవస్థలు పడుతున్నామని వీటికి సంబంధించి తగిన చర్యలు తీసుకోమని అనేకసార్లు వారికి తెలిపిన వారు కనీసం వాటిపై దృష్టి పెట్టడం లేదంటూ విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తమ పద్ధతిలో మార్పులు చేసుకొని రోగులకు సౌకర్యాలను కల్పిస్తారని కోరుతున్నారు.

## అధిక లోడుతో ఆటోలో ప్రయాణిస్తున్న మహిళలకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్సై



డి. హీరేహళ్ మేజర్ న్యూస్ : అధిక లోడుతో ప్రయాణికులు వెళ్తున్న మహిళలకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి. పలు గ్రామాల నుంచి కూలీ పనులకు వెళ్తున్న మహిళలకు ఎక్కువ శాతం ఎక్కువగా అధిక లోడుతో వెళ్తున్న క్రమంలో స్టేష న్ పిలిపించి వారికి అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కూలీలకు వెళ్తున్న మహిళలు జర జాగ్రత్త ఉండాలన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి




కనేకల్లు, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలంలో ఉన్నటువంటి సింగేపల్లి గ్రామంలో ప్రభుత్వ ఎంపీ యుపి లో మధ్యాహ్న భోజనాన్ని ప్రగతిశీల విద్యార్థి సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తినే మధ్యాహ్నం భోజనంలో నాణ్యత లేదన్నారు. అలాగే టీచర్లు కూడా సపరేట్ గా వండుకొని తింటున్నారు అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సన్ని బియ్యం పంపిణీ చేస్తామని చెప్పి నాన్యత లేని బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. దీనివల్ల విద్యార్థులు తినే భోజనంలో నాణ్యతలేని కారణంగా విద్యార్థులు తినడానికి ఇష్టపడకుండా నాసిరకం బియ్యంతో వండుతున్నారని అన్నారు. కానీ ప్రతి స్కూల్ యాజమాన్యం మాత్రం స్కూలులో ఎంతమంది ఉంటే అంతమందికి అటెండెన్స్ వేసి బిల్స్ పెట్టుకొని కాసులను సొమ్ము చేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం. విద్యార్థులకు పేద, బడుగు బలహీన వర్గాలకు చదువు చెబుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం హామీలు ఇస్తూ నేడు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల నాసిరకం బియ్యంతో అన్నం పెట్టడం దుర్మార్గమన్నారు. జిల్లాలో ఉన్నటువంటి విద్యా అధికారులు బొమ్మనహల్ సింగేపల్లి గ్రామం లో ఉన్నటువంటి ఎంపియుపి స్కూల్ లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని విచారణ జరపాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల కణేకల్ మండలం అధ్యక్షులు బాబా పకృద్దీన్ కార్యదర్శి మహీంద్రా, గంగరాజు, ఆనంద్ రాజు శర్మస్ తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా సంఘం డబ్బులు అడిగినందుకు మహిళపై దాడి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని ఐదవ రోడ్డులో నరసమ్మ అనే మహిళపై అదే కాలానికి చెందిన నర్సింహ చంద్రకాంత్ అనే ఇద్దరు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పదిమంది సభ్యులతో కూడిన డ్వాక్రా సంఘానికి సంబంధించి గత మూడు నెలలుగా డబ్బులు కట్టడం లేదని డ్వాక్రా సంఘం లోని మహిళకు ఇతర సభ్యులతో కలిసి నరసమ్మ వెళ్ళింది. డబ్బులు అడిగినందుకు వెళ్లినందుకు ఒక్కసారిగా ఆమెను దూషిస్తూ విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆమెను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దోమల నివారణకు చర్యలు

### 'సూర్య' వార్తకు స్పందన



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలం నందు ఎటు చూసినా దోమలు బెడదతో ప్రజలు నానా ఇబ్బందులు పడేవారు వారం రోజుల క్రితం నేటి సూర్య పత్రికలో వామ్మో దోమలు అనే వార్త ప్రచురించబడింది. ఈ వార్తకు స్పందించిన పంచాయతీ అధికారులు మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నాభి సాబ్ 12వ వార్డు ఒకటో వార్డు నందు దోమల నివారణకు పాగింగ్ చేపట్టారు. సందర్భంగా మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ నబి సాబ్ మాట్లాడుతూ గత వారం రోజుల నుండి దోమల నివారణకు నేసే పేట చేపల కాలనీ నందు ఫాగింగ్ చేయడం జరిగిందన్నారు. సోమవారం 12వ వార్డు ఒకటో వార్డు నందు వాకింగ్ చేసి దోమల నివారణకు చర్యలు చేపట్టామన్నారు.

## శ్రీ బాలాజీ పీ.జీ. కళాశాలలో
# గ్రాస్ రూట్స్ క్యాంపస్ ఇంటర్వ్యూలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం రుద్రంపేట బైపాస్ ఆలమూరు రోడ్ శ్రీ బాలాజీ ఎం.సి.ఏ కళాశాలలో గ్రాస్ రూట్స్ కంపెనీ వారు ఎస్ ఓ పి, ప్రాసెస్ అసోసియేట్ స్థానాలకు గాను ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ ప్రాంగణ నియామకాల్లో విద్యార్థులను ఆప్టిట్యూడ్ టెస్ట్ గ్రూప్ డిస్కషన్, హెచ్ ఆర్ రౌండ్ ద్వారా ఎంపిక చేశారు. ఇందులో దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొనగా 13 మంది ఎంపికయ్యారు. వీరిని బెంగుళూరు లో పని చేయడానికి ఎంపికచేయడం జరిగింది. ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ పల్లె కృష్ణ కిషోర్ , డైరెక్టర్ పల్లె సింధూర రెడ్డి, ప్రిన్సిపాల్ డా.సి. మన్మథేశ్వర రెడ్డి అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇలాంటి అవకాశాన్ని సద్విని యోగించుకోవాలని అప్పుడే భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు అందిపుచ్చు కోగలరని తెలియజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల చైర్మన్ పల్లె కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. తమ కళాశాలలో విద్యార్థులకు విశాలమైన తరగతి గదులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఈ-క్లాస్ రూమ్స్, కంప్యూటర్ లాబొరే టరీలు, లైబ్రరీ వంటి మౌలిక సదుపాయాలు ఎక్కడా లేని విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ప్రొ.శ్రీనివాసులు రెడ్డి, యాజ మాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ఎం.సి.ఏ. విభాగాధిపతి కబీర్ బాషా, ఎం.బి.ఏ.విభాగాధిపతి సర్ఫరాజ్‌రహీమ్, అధ్యాపకబృందం తదితరులు పాల్గొన్నారు.

# ఏఏఓ అరుణిమపై దళిత గిరిజన సంఘాలు కన్నెర్ర..

### అధికార దుర్వినియోగానికి పాల్పడినా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోరా...

### కథనాలు రాసిన పాత్రికేయులపై బెదిరింపులు...

### చర్యలు తీసుకోని పక్షంలో విద్యుత్ శాఖ ఎస్సీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం...




**అనంతపురం మేజర్ న్యూస్ :** విద్యుత్ శాఖ లో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గా పని చేస్తున్న అరుణిమ వ్యవహార శైలి ఆది నుంచి వివాదాస్పదంగానే ఉంది. కిందిస్థాయి దళిత బడుగు బలహీన మైనార్టీ వర్గాలను కుల అహంకారంతో వేధిస్తున్న అరుణిమ పై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని దళిత గిరిజన వర్గాలు డిమాండ్ చేశాయి.

సోమవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ,ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెపి నారాయణస్వామి మీడియాతో మాట్లాడుతూ... ఏ ఏ ఓ అరుణిమ వేధింపుల విషయంలో గతంలో కూడా ఆ శాఖ అధికారులు శాఖా పరమైన విచారణకు ఆదేశించారు. అప్పుడు కూడా కిందిస్థాయి ఉద్యోగులు సిబ్బంది ఆమెకు వ్యతిరేకంగా ఇచ్చిన రిపోర్టును ఇప్పటివరకు ఎందుకు బహిర్గతం చేయలేదని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను ప్రశ్నించారు.

తన కార్యాలయంలో పనిచేసే విద్యుత్ బిల్లుల ఉద్యోగులతో నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 8గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పనిచేయిస్తోందని, ఈ విధంగా పనిచేయించేందుకు ఉన్నతాధికారుల నుంచి ఏమైనా అనుమతులు, ఉత్తర్వులు కూడా ఇవ్వలేదు. ఏవోవో మాత్రం తనకు అధికారం ఉందని... తాను చెప్పినట్లు వినాల్సిందేనని... ఉద్యోగులతో పనిచే యిస్తూ... అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆయన ధ్వజమెత్తారు. ఏఏవో బాధ్యతారాహిత్యం, అధికార దుర్వినియోగం, కింది స్థాయి ఉద్యోగులపై వేధింపులు, హాజరు రిజిస్టర్లో సంతకాలు పెట్టని లెక్కలేనితనం వంటి అంశాలపై ఆధారాలతో కథనాలను రాసిన నేటి దినపత్రిక సూర్య విలేకరి సుబ్బరాయుడు వెలుగులోకి తేవడంతో పాటు ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు. ఏఏవో అరుణిమ తనపై వరస కథనాలు రాయడాన్ని జీర్ణించుకోలేక.. సూర్యదినపత్రిక రిపోర్టర్ పై లేనిపోని అబండాలు మోపుతూ పోలీసు స్టేషన్‌లో సూర్యదినపత్రిక రిపోర్టర్, పత్రిక యాజమాన్యంపై కేసులు పెట్టి ? బెదిరింపులకు.. బ్లాక్‌మెయిల్‌కు పాల్పడటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మన్నారు. సూర్యదిన పత్రికలో వచ్చిన కథనాలు అవాస్తవాల్కెతే ఏవోవో ఉన్నతాధికారుల విచారణను ఎదుర్కోని... తన నిజాయితీని నిరూపించుకుని.. ఆ తరువాత పోలీసు స్టేషన్‌లో పత్రికపై, రిపోర్టర్‌పై కేసులు పెట్టాలన్నారు. అంతే తప్ప ఆధారాలతో కథనాలను రాసిన ఎస్సీ కులానికి చెందిన దళిత పాత్రికేయుడు సుబ్బరాయుడుపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తే జిల్లా దళిత సంఘాలు సహించవని హెచ్చరించారు. తక్షణమే ఏఏఓ అరుణిమ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి, విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్నకేశవులు మాట్లాడుతూ విద్యుత్ శాఖ ఏఏవో అరుణిమ విధి నిర్వహణలో బాధ్యతరహిత్యం.. ఉద్యోగులపై వేధింపులను గురిచేస్తుండటంపై సూర్య దినపత్రికలో కథనాలు ప్రచురిమైతమయ్యాయని.. అయితే ఏఏవో ఉన్నతాధి కారుల విచారణను ఎదుర్కోలేకనే పత్రిక విలేకరిపై తప్పుడు కేసులు పెట్టి బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతుండటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఏఏవో అరుణిమ పై పూర్తి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిన్న పెద్దన్న, జీవీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున నాయక్, ఎంఎస్ఎఫ్ నాయకులు నగేష్, ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసెడెంట్ శాంతకుమార్, ఎస్సీ,ఎస్టీ జెఏసీ నాయకుల ఓబుళరాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశానికి
## వారు మాత్రమే హాజరవ్వాలి : ఎంపీడీఓ భాస్కర్



శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండల సర్వసభ్య సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు మాత్రమే హాజరు కావాలని వారి తరపున కుటుంబ సభ్యులు ఎవరైనా వస్తే వెనక్కు పంపడం జరుగుతుందని ఎంపీడీఓ భాస్కర్ తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మండల సర్వసభ్య సమావేశం నేడు అనగా మంగళవారం ఉదయం 10:35 కు ప్రారంభమవుతుందని తెలియజేశారు. సర్వసభ్య సమా వేశం నిర్వహిం చడంతో మండల వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్య లు గుర్తించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు.ప్రజా ప్రతినిధులైన సర్పంచు లు, ఎంపీటీసీలు వరుసగా మూడు సర్వసభ్య సమావే శాలకు గైరాజరైనచో వారిపై ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశానికి హాజరైతే వారి గ్రామాలలో, వారి పంచాయతీలలోని సమస్యలు గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకవస్తే వాటిని పరిష్కరించడానికి వీలుంటుందని తెలియజేశారు. మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

## వైసిపి ఇంచార్జ్ మెట్టు గోవిందరెడ్డిని కలిసిన విద్యార్థి విభాగ అధ్యక్షుడు మణికంఠ



కనేకల్లు, మేజర్ న్యూస్ : రాయ దుర్గం వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ సమన్వకర్త మెట్టు గోవింద్ రెడ్డిని కనేకల్ మండలం వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ విద్యార్థి విభాగ అధ్యక్షులు మణికంఠ పార్టీ కార్యాల యం నందు కలసి శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఎన్నికైన వైసీపీ మండల విద్యార్థి విభాగ అధ్యక్షులు మణికంఠ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ అవకాశం ఇచ్చినటువంటి రాయదుర్గం నియోజ కవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. నాకు అప్పజెప్పిన ఈ బాధ్యతను క్రమశిక్షణతో నా శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.

## తాడిపత్రిలో గ్రానైట్ పరిశ్రమకు
# పునరుజ్జీవం కల్పించండి..!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇక్కడి పరిశ్రమల యజమానులు చేసేవారన్నారు. దాదాపు 40 వేల మంది దాకా ఈ గ్రానైట్ పరిశ్రమ వల్ల ప్రత్యక్షంగా ఉపాధి పొందే వారన్నారు. అయితే గత వైసిపి ప్రభుత్వం నిర్వాకం వల్ల పెరిగిన విద్యుత్ ఛార్జీలు, రాయల్టీల వల్ల తాడిపత్రి ప్రాంతంలో గ్రానైట్ పరిశ్రమ ఘోరంగా దెబ్బతిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఫలితంగా ఈ పరిశ్రమ వల్ల ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్న కుటుంబాల్లో సగానికి పైగా వీధిన పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆ పరిశ్రమ తిరిగి కోలుకోవాలంటే ప్రస్తుతం రూ. 8 నుండి రూ.9 వరకు ఉన్న విద్యుత్ చార్జీలను సబ్సిడీపై రూ. 2 రూపాయలకు తగ్గించడంతో పాటు రాయల్టీ మొత్తాన్ని కూడా తగ్గించాలన్నారు. ఈ వెసులుబాటు కల్పిస్తే ఏడాదికి ఒక కారు పంట పండే తాడిపత్రి నియోజకవర్గం లో ఈ గ్రానైట్ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్న కుటుంబాలు కనీసం రెండు పూటలైనా కడుపునిండా భోజనం చేసే అవకాశం ఏర్పడుతుందని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై ఇప్పటికే హెచ్ఆర్సి శాఖ మంత్రి, చిన్న పరిశ్రమల శాఖ మంత్రికి దృష్టికి తెచ్చానన్నారు.

## గవి మఠం ప్రాంగణంలో... కోలాహలంగా లంకా దహనం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణములో ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠంలో శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మో త్సవాలు తుది ఘట్టా నికి చేరుకున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం పాల్గుణ శుద్ధ ఏకాదశి సాయంత్రం ఏడు గంటలకు లంక దహనాన్ని వేడుకగా, కోలాహలంగా, సందడి, సందడిగా నిర్వహించారు. గవి మఠం పీఠాధిపతులు శ్రీ చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశానుసారం సహాయ కమిషనర్ రాణి, ఉత్తరాధికారి డాక్టర్ శ్రీ కరిబసవ రాజేంద్ర స్వామి, ఆదోని చౌకీ మఠం పీఠాధిపతులు కళ్యాణ స్వామి ఆధ్వర్యంలో శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవ మూర్తిని సుగంధ పరిమళాలతో



అందంగా అలంకరించి మంగళ వాయిద్యాలు నడుమ ఉత్సవ మూర్తిని ప్రదర్శనగా తీసుకెళ్లి వాహనంపై ఉంచి ప్రత్యేక పూజలు జరిపారు. గవి గజలక్ష్మి ( ఏనుగు ) ముందుకు సాగగా, భక్తజన సందోహం నడుమ గవి మఠం ప్రాంగణం నుంచి ఎదురు బసవన్న గుడి వరకు స్వామిని ఊరేగించారు. అనంతరం లంకా దహనం ప్రాంగణానికి చేరుకొని అక్కడ ఉత్సవమూర్తిని కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. తదుపరి గవి మఠం సిబ్బంది విశేషంగా తరలివచ్చిన భక్తజన సందడి నడుమ లంక దహనానికి శ్రీకారం చుట్టారు. రంగురంగుల బాణసంచా పేల్చడంతో గవి మఠ ప్రాంగణం టపాసుల కాంతులతో వెలుగు లీనింది. మిరిమిట్లు గోలిపే టపాసులను ఆకాశం వైపు వదలడంతో భక్తజనం కేరింతలు కొట్టారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేకువ జామునే అర్చకులు విరూపాక్షయ్య గవి మఠంలో వెలసిన సిద్దేశ్వర స్వామికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, విశిష్ట పూజలు జరిపారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని వేలాదిమంది భక్తులతో గవి మఠం ప్రాంగణం కిక్కిరిసిపోయింది. లంకా దహనం పురస్కరిం చుకుని గుంతకల్లు డిఎస్పి శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది పర్యవేక్షణలో ఎస్సై జనార్ధన్ నాయుడు తన సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గవి మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామి, రఘు, వెంకటేశులు, కరిబసీ, గణేష్, వీరశైవ సంక్షేమ సమాజం ప్రతినిధులు నాగన్న గౌడ్,పాటిల్ నిరంజన్ గౌడ్, మహేంద్ర గౌడ్, ఆమిద్యాల వీరేష్ , మోపిడి చంద్ర, చీకుల గురికి బొజ్జప్ప, పాల్తూరు శంకర్, ఎంపీ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా పెద్ద కదిరప్ప స్వామి ఊరేగింపు

గుత్తి, మేజర్ న్యూస్ : మండలం లోని అబ్బేదొడ్డి, పెద్దొడ్డి, అనగాన దొడ్డి, పి ఎర్రగుడి గ్రామాల్లో పెద్ద కదిరప్ప స్వామి ఊరేగింపు సోమ వారం వైభవంగా నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పురస్కరించు కొని గుంతకల్లు, గుత్తి మండలంలోని గ్రామాల్లో ఆనవాయితిగా ప్రతి సంవత్సరం మార్చి నెలలో పెద్ద కదిరప్ప స్వామి ఉత్సవ విగ్రాహన్ని 25రోజుల పాటు పల్లకిలో కొలువుదీర్చి మేళతాళాలతో గ్రామాల్లో ఊరేగిస్తు గ్రామాల్లో ప్రజలు సుభిక్షంగా ఉండాలని అయూరారోగ్యలతో సుఖ సంతో షాలతో ఉండాలని కొరుకుంటూ స్వామి వారిని ఉరేగిస్తామని అర్చకులు రామాంజినేయులు, కార్తీక్ తెలిపారు. అదేవిధంగా ఉగాది పండుగకు వెంకటాంపల్లి శివారులోని కొండకు స్వామి వారిని చేరస్తామని వారు తెలిపారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం పట్టణంలోని కమలానగర్ లో ఉన్న శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు (జనరల్ విద్యార్థులు) 16,623 గాను 16,367 మంది హాజరు కావడం జరిగినది. 256 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 1,780 గాను 1,737 మంది హాజరు కావడం జరగగా, 43 మంది గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా కన్వీనర్, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి 04 పరీక్షా కేంద్రాలను, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 5 పరీక్షా కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు 10 పరీక్షా కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు 12 పరీక్షా కేంద్రాలను కస్టోడియన్లు 13 పరీక్షా కేంద్రాలను తనిఖీ చెయ్యడం జరిగింది. జిల్లా కలెక్టర్ తో పాటు కన్వీనర్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి యం.వెంకటరమణ నాయక్ పాల్గొన్నారు.

## ప్రముఖ సినీ రచయిత సత్యానంద్‌ను కలిసిన ఆచార్య సుధాకర్ బాబు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కు చెందిన ప్రముఖ సినీ రచయిత సత్య నంద్ ను ఆచార్య సుధాకర్ బాబు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం పర్యటనకు విచ్చేసిన ఆయనను ఆచార్య సుధాకర్ బాబు, ఇంజనీర్ కోమలపాటి సుధాకర్, ఘంటసాల ఆరాధకుడు రామయ్య, అనంత నగర కళాభిమానులు, పద్మశ్రీ ఘంటసాల సంగీత సాంస్కృతిక ట్రస్ట్ సభ్యులు సత్యానంద్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పాత మధుర చిత్రాలు, పాటలు, ఎన్టీఆర్ చిత్రాల గురించి వివరించారు



## శ్రీమద్ ఖాద్రీ నృసింహుని ధ్వజారోహణ

» మొదటి పేజీ తరువాయి



నందు స్వామివారికి సుగంధ పుష్పాలు, ఆభరణాలతో అలంకరణ గావించారు. స్వామి వారి దర్శనం కోసం పెద్ద ఎత్తున పంతులు తరలివచ్చారు. స్వామివారికి విశేష కంకణ పూజ, ఉత్సవాలు, నిర్విఘ్నంగా పూర్తి కావడానికి ఎలాంటి విఘ్నలు కలగకుండా ఉండునటుల్లు భూ సమేతంగా శ్రీవారికి దేవతలకు, ద్వారా పాలక దేవతలకు, విశేష పవిత్ర కంకణధారణ నిర్వహించారు. ప్రధాన అర్చకులు కంకణా ధారణ చేశారు. సాయంకాలం తిరుమల వీధుల్లో స్వామివారిని అందంగా అలంకరించి పల్లకిలో ఆసీనులై భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తో పాటు ఆలయ ఈవో వెండి దండి శ్రీనివాసరెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## నేడు హంస వాహనంపై ఖాద్రీశుడు




శ్రీమద్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు (మంగళవారం రాత్రి) స్వామివారు హంస వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఏవీ నరసింహాచార్యులు, ఆలయ సహాయ కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా తోటం శెట్టి రాజగోపాల్ శెట్టి కుటుంబ సభ్యులు వ్యవహరించనున్నారు.





# అరే శ్యామ్ ఏ క్యా హై!



### విరివిగా పోలీసు అధికారుల పేర్లు వాడకం

- ఆ ఇనిస్టిట్యూట్ ఓ ఉద్యోగాల కర్మాగారమంటూ అవే అవాక్కులు
- నిబంధనల విరుద్ధంగా ఫీజుల వసూళ్లలో పై చేయి
- నిరుద్యోగులతో రూ.లక్షల్లో దోపిడీ
- కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహారం

అనంతపురం, మేజర్ న్యూస్ నెట్వర్క్ : పేరు లేదు తొక్క లేదు.. ఆయనకు గుడ్ విల్ అంతకన్నా లేదు. కేవలం సంపాదనే ధ్యేయంగా నిరుద్యోగులే టార్గెట్ గా అవే మాయమాటలు. బోద కొట్టాల్లో కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తూ అది కూడా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా అధికంగా ఫీజులు గుంజుతూ ఆ పోలీస్ ఉన్నత బాసులంతా తనకు సహచరులే అంటూ అవాకులు చవాకులకు నేడు మరింత పదును పెట్టాడట ఎందరో నిరుద్యోగులంతా అరే శ్యామ్ ఏ క్యా హై అన్నట్లుగా తన వైఖరి మార్చుకో లేదని తెలిసింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 'మేజర్ న్యూస్ నెట్వర్క్ ' అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు శ్యామ్ అదేలా సాధ్యం అంటూ ఫిబ్రవరి 4, 2025న ఒక కథనం, మార్చి 2, 2025న మరో కథనం స్పష్టంగా అందరికీ అర్థమయ్యేలా పక్కా ఆధారాలతో 'మేజర్ న్యూస్' ఎంతో సాహసోపేతంగా ప్రచురించింది. అయితే ఈ కథనాలపై ప్రభుత్వ నిఘా విభాగం అధికారులు కాసింత నిశిత పరిశీలన చేసినప్పటికీ చర్యలు దిశగా అడుగులు వేయకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ శ్యామ్ ప్రచురించిన ఆ ఒక్క కాంపిటీషన్ పుస్తకంను క్షుణ్ణంగా పరిశీలించిన చాలు ఆయన నిరుద్యోగులను ఏ స్థాయిలో మోసం చేస్తున్నాడో ఇట్టే తెలిసిపోతుంది.







గతంలో వచ్చిన కథనాలు

### విరివిగా పోలీసు అధికారుల పేర్లు ?

శ్యామ్ ఇన్స్టిట్యూట్‌కు పోలీసు ఉన్నతాధికారుల సహకారం ఉందా? ఈ ఇన్స్టిట్యూట్లో శిక్షణ తీసుకున్న నిరుద్యోగులు 99 శాతం మందికి ఉద్యోగాలు కూడా వచ్చాయని బాహాటంగా పుస్తకాలు ప్రచురించి పోలీసు ఉన్నతాధికారుల చేత ఆవిష్కరించడంలో ఆంతర్యం అవగతం కావడం లేదు. ఆ శ్యామ్ సైతం సమయం దొరికిన ప్రతి చోట పోలీసు ఉన్నతాధికారుల సహకారం అమోఘమని యథేచ్ఛగా నిరుద్యోగుల వద్దే కాదు బాహ్య ప్రపంచంలోను ప్రచారం చేసుకుంటున్నాడు. వేల్లలో పోలీసు అధికారులుగా నిరుద్యోగులు ఎదిగిపోయారని అంతా తన వద్ద శిక్షణ తీసుకుని ఉన్నతంగా ఎదిగిన వారేనంటూ పోలీస్ శాఖలోని కొందరు ఉన్నత పోలీసు అధికారుల పేర్లను ఈ శ్యామ్ తెగ వాడేసుకుంటున్నాడని తెలిసింది. ఇదే కాదు సుమీ తన ఇన్స్టిట్యూట్ ఒక ఉద్యోగాల కర్మాగారం అని, ఇక్కడ కోచింగ్ తీసుకున్న నిరుద్యోగులు నూటికి 99 శాతం ఉత్తీర్ణత అవుతారన్న ఆయన చెబుతున్న మాయ మాటలను ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కట్టడి చేసి, నిబంధనలు పాటించేలా, నిరుద్యోగులకు కనీస వసతులు కల్పించేలా ఇలాంటి ఇన్స్టిట్యూట్ ల పై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు నిరుద్యోగులే కోరుకుంటున్నారు.

## ప్రశంసా పత్రం అందజేత



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న ఎస్. దాదాపీర్ అనే విద్యార్థి గత నెల కొత్తచెరువు నందు వదన్య స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన గణిత సంబంధిత పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఆదివారం అనంతపురం లోని ఆర్టిటి దివంగ పాఠశాలలో జరిగిన సమావేశంలో ట్రోఫీ ప్రశంసా పత్రాన్ని అందజేసి విద్యార్థిని సత్కరించారు. పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థి దాదా పీర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి ,గణిత ఉపాధ్యాయులు గంగాధర్ ,రవిశంకర్, సునీత అభినందనలు తెలియజేశారు.

## రూ.135 కోట్లతో నగరపాలక బడ్జెట్ ఆమోదం

### - నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక స్టాండింగ్ కమిటీ సమావేశం నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం అధ్యక్షతన జరిగింది. స్టాండింగ్ కమిటీ సమావేశంలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పలు రకాల అభివృద్ధి పనులు చేపట్టడానికి 135 కోట్లతో అనంతపురం నగరం బడ్జెట్ ను స్టాండింగ్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతపురం నగరంలో చెత్తను తరలించేందుకు 30 ట్రాక్టర్లు బాడుగకు తీసుకోవడానికి ఆమోదం తెలిపారు. పలు డివిజన్లో అభివృద్ధి పనులకు అనుమతి ఇచ్చారు. సమావేశంలో అనంతపురం నగరం కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులు రహంతుల్లా, నరసింహులు, సుజాత, అనిల్ కుమార్ రెడ్డి, వినూత్న పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన రామలింగారెడ్డి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లాకి విచ్చేసిన రాష్ట్ర ఐటీ విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ను సోమవారం పుట్టపర్తి విమానాశ్రయంలో శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి , ఆలం నరసనాయుడు ,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డిలు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందజేశారు.

## ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దాం.. ఫీజు బకాయిలను విడుదల చేయించుకుందాం

### - 12న యువత పోరు ర్యాలీకి తరలిరండి - వైసీపీ నాయకులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి.. పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలన్నింటిని విడుదల కోసం వైఎస్ఆర్‌సీపీ ఈనెల 12న తలపెట్టిన యువత పోరుబాట ర్యాలీకి విద్యార్థులు తరలివచ్చి విజయవంతం చేయాలని వైసీపీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని పలు డిగ్రీ కళాశాలల యందు వైస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యువత పోరు ర్యాలీ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య విద్యార్థులతో మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తేస్తున్నాయని,వాటిని భరించలేక విద్యార్థులకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. విద్యార్థి విభాగం,మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్,సైపుల్ల బేగ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. పేద వర్గాల పిల్లలు పెద్ద చదువులతో ఇంజనీర్లు ,డాక్టర్లు ,శాస్త్రవేత్తలు కావాలంటే ఆర్థిక ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతోనే వైయస్సార్ ఫీజు రియంబర్స్మెంట్ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇలాంటి బృహత్తర పథకానికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలో యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిళ్లు చేస్తున్నాయి అన్నారు. కోర్సులు పూర్తయిన సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. విద్యార్థుల కోసం ఈనెల 12న తలపెట్టిన యువత పోరుకు విద్యార్థి లోకం, వారి తల్లితండ్రులను పిలుచుకొని కార్యక్రమంని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు కైలాష్ మహిళా విభాగం నగర అధ్యక్షులు సాకే చంద్రలేఖ,మైనార్టీ భాగం నగర అధ్యక్షులు మన్సూర్, వైయస్సార్సీపి నాయకులు జావిద్,విశాల రెడ్డి విద్యార్థి విభాగం నాయకులు నిశాంత్ రెడ్డి, రాహుల్ రెడ్డి, శేఖర్, ధర్మ, సూర్య, శ్రీను, రాజా పాల్గొన్నారు.



## కమనీయం లక్ష్మీనరసింహుడి కళ్యాణోత్సవం

### - కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రులు నారా లోకేష్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే కందికుంట

### - శ్రీవారి కల్యాణంను తనివి తీరా చూసి.. ముగ్ధులైన భక్తులు







**కదిరి, మేజర్ న్యూస్** : శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి 9.30 గంటలకు నిర్వహించిన శ్రీవారి కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు ఉదయం ప్రజారోహణ గావించారు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపుడైన లక్ష్మీ నృసింహుని కళ్యాణోత్సవాన్ని వీక్షించడానికి ముక్కోటి దేవతలు హాజరవుతారని పురాణ కథనం. శ్రీవారి వివాహం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర విద్య మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, మంత్రి అనగాని సత్యప్రసాద్, కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి లు వేద ప్రవచనాలు మధ్య వేదిక వద్దకు తీసుకొచ్చి అర్చకులకు అందించడం జరిగింది. శ్రీవారి బ్రహ్మోత్సవా లలో లక్ష్మీ నరసింహని కళ్యాణోత్సవం అత్యంత ప్రాముఖ్యమైనది. శ్రీమన్నారాయణుడి కళ్యాణాన్ని కనులారా వీక్షించిన దర్శించిన సర్వపాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. సోమవారం రాత్రి శ్రీవారి కల్యాణాన్ని అశేష భక్త జనం మధ్య వేద పండితులు శాస్త్రు తంగా వేద మంత్రోచ్చా రణల మధ్య నిర్వహించడం జరిగింది. అంతకుమునుపు శ్రీదేవి, భూదేవి, సమేతుడైన శ్రీ లక్ష్మీ నారసింహుడిని పుష్పాలంకరణలతో ఆచార్య రుత్వికులు యాగశాలకు చేర్చారు. సంధ్యా సమయంలో శ్రీవారి కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణం నిర్వహించే వేదికను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సారథ్యంలో ఆలయ అధికారులు వివిధ రకాల పుష్పాలతో, సెట్టింగులతో తీర్చిదిద్దడం కల్యాణ మండపానికి అదనపు శోభ చేకూరింది. ఆలయ గోపురాలతో సహా ఆలయ ఆవరణమంతా విద్యుత్ దీపాలంక రణలతో దేదీప్య మానంగా వెలుగులు విరజిమ్మాయి. శ్రీవారి కల్యాణోత్సవం కు ఉభయ దారులుగా నామ రామచంద్రయ్య కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్యే ఎమ్మెస్ పార్థసారథి, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, సత్య సాయి జిల్లా ఎస్పీ వి. రత్న, కదిరి ఆర్డీవో ఎన్ వి వి శర్మ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.





## హిందువులపై దాడి జరిగితే విశ్వహిందూ పరిషత్ ఇక ఉపేక్షించదు

### - వేల సంఖ్యలో నగరంలో హిందువులు శాంతియుత నిరసన ర్యాలీ




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాయచోటిలో శ్రీ వీరభద్ర స్వామి పారువేట ఊరేగింపులో హిందువుల పై ముస్లిములు చేసిన దాడికి నిరసనగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్రవ్యాప్త నిరసన లలో భాగంగా సోమవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక శ్రీ కృష్ణ కళామందిర్ నుండి క్లాక్ టవర్, సప్తగిరి సర్కిల్, పాత ఊరు మీదుగా కలెక్టరేట్ వరకు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించి ముఖ్యమంత్రి ని ఉద్దేశిస్తూ కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. ముఖ్య అతిథులుగా విశ్వహిందూ పరిషత్ అనంతపురం జిల్లా అధ్యక్షులు తాళంకి వెంకట రత్నమయ్య, దక్షిణాంధ్ర బజరంగ్దళ్ సహాయ సంయోజక్ రవి, సంధి రెడ్డి, చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ హిందువుల మీద ఎక్కడ ఎలాంటి దాడి జరిగితే విశ్వా హిందూ పరిషత్ ఉపేక్షించేది లేదని అన్యమతస్తులను అలచివేసే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ప్రభుత్వం పోలీస్ అధికారులు ఇప్పటికైనా మేలుకొని అన్య మతస్తుల నుండి హిందువులను కాపాడాలని లేకపోతే విశ్వహిందూ పరిషత్ పిడికిలి బిగిస్తుంది అన్నారు. హిందూ దేశంలో హిందువుల పండుగలకు రక్షణ లేకుంటే ఎలా? హిందువులపై కేసు పెట్టిన ఎస్సై నరసింహారెడ్డిని దేవాదాయ కార్య నిర్వహణ అధికారి రమణారెడ్డిని పదవుల నుంచి తొలగించి విచారణ జరపాలనారు. ప్రభుత్వాలు హిందువులపై జరుగుతున్న వాటిపై దేగ కళ్ళు ఉంచి తక్షణమే దేశద్రోహులలో తరిమికొట్టాలన్నారు . కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు రమణబాబు కార్యదర్శి విశ్వనాథ్ రెడ్డి, సహాయ కార్యదర్శి కిషోర్ నాయుడు. బజరంగ్ దళ్ సభ్యులు ర్యాలీలో పాల్గొన్నారు.

# సమస్యలు తీర్చడానికే ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- ఆర్డీవో మహేష్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలు తీర్చడానికే ప్రజా సమస్యల పరిష్కార వేదిక లక్ష్యము అని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో సమావేశ భవనంలో ధర్మవరం రెవెన్యూ డివిజన్ లోని ఏడు మండలాల ప్రజల సమస్యల కొరకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను (పి జి ఆర్ ఎస్) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆర్డిఓ కార్యాలయ సమావేశ భవనంలో ఏడు మండలాల ప్రజల వివిధ సమస్యల పరిష్కారానికి తాము అన్ని విభాగాల అధికారులు ఇక్కడే అందుబాటులో ఉంటారని, ఏ సమస్యకు సంబంధించినటువంటి అంశమైన, అక్కడికక్కడే పరిష్కరించబడేటట్లు ప్రయత్నం చేస్తామని, లేనియెడల షెడ్యూల్ తేదీలలో తప్పక పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 15 దరఖాస్తులు డివిజన్ వారిగా రావడం జరిగిందని, ఇందులో సబ్ డివిజన్ రద్దుకు 01, భూ తగాదాలు 4, రస్తా వివాదం 01, సర్వే సమస్యలు 01, భూమి సమభాగాల సమస్యలు 01, ఇంటి పట్టా 01, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ సొసైటీ హౌస్ సైట్ కావాలన్నా సమస్య 01, సిబిఆర్ గా 02, ఆఫ్లైన్లో 02 విరిసి మొత్తం 15 దరఖాస్తులు రావడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏడు మండలాల వివిధ ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్లో భోజనం నాణ్యతగా ఉండాలి

మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రెండు క్యాంటీన్లలో భోజనము, అల్పాహారం నాణ్యతగా ఉండేటట్లు చర్యలు గైకొనాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని అన్న క్యాంటీన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడ భుజిస్తున్న ప్రజల్ని భోజనం యొక్క రుచి, నాణ్యత, తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా వారు భోజనము, అల్పాహార పదార్థాలను స్వయంగా తనిఖీ చేస్తూ, రుచి కూడా చూశారు. అన్నా క్యాంటీన్ కు వచ్చేవారిని గౌరవంగా పలకరించాలని, ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తప్పవని వారు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ అన్న క్యాంటీన్లకు సమన్వయం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుందని తెలిపారు. ఇప్పటికే వందల సంఖ్యలో పట్టణము, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన పేద ప్రజలు ఈ అన్నా క్యాంటీన్ ని సద్వినియోగం చేసుకోవడం నిజంగా సంతోషదాయకమని తెలిపారు. తదుపరి తెల్లవారుజామున అంజుమాన్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, తేరు బజార్, మెయిన్ రోడ్, మండి మార్కెట్ తదితర ప్రాంతాలను వారు పరిశీలిస్తూ, పారిశుద్ధ్య కార్మికులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. పట్టణ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా, సేవాభావంగా తమ విధులను నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్సన్, కేశవ, మేస్త్రీలు పాల్గొన్నారు.

## మహిళల చట్టాలను సద్వినియోగం చేసుకున్నప్పుడే జీవితం సుఖవంతం

-లాయర్ సుమలత, ఆర్డిటి ఏటిఎల్ శ్రీనివాసులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మహిళల యొక్క హక్కులను, చట్టాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకున్నప్పుడే సుఖవంతమైన జీవితంలో లభిస్తుందని లాయర్ సుమలత, ఆర్డిటి ఏ టి ఎల్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్జీవో హోంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు విచ్చేశారు. ఈ కార్యక్రమం ధర్మవరం మండలంలోని ఓబుల నాయన పల్లి గ్రామ క్లస్టర్ ఆధ్వర్యంలో 90 సంఘాలు, 29 గ్రామ మహిళల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. తొలుత పట్టణంలోని పలు కూడలిలో ఫ్లెక్సీ చేత పట్టుకొని మహిళల యొక్క హక్కులు వాటి చట్టాలపై ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం లాయర్ సుమలత, ఆర్డిటి ఎ టి ఎల్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హక్కులను, చట్టాలను దుర్వినియోగం చేయకుండా సమాజానికి కుటుంబానికి ఉపయోగించుకోవాలని తెలిపారు. తదుపరి ఆర్డిటి సంస్థ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను కూడా వివరించడం జరిగిందని, పేదల పాలిట కల్పతరువు ఆర్డిటిసంస్థ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓబులాయన పల్లి మహిళలు, పురుషులు, ఆర్డిటి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

-హిందువులపై దాడులు ఆపాలి

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పలు జిల్లాలో గత వారం రోజుల్లో మూడు చోట్ల హిందువులపై దాడులు జరగడంపై హిందువులు తీవ్రంగా ఆగ్రహించారు. హిందువులపై వెంటనే దాడుల ఆపాలని దాడులకు పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని హిందువులు డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పట్టణంలో మిట్ట ఆంజనేయస్వామి దేవాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగింది. ర్యాలీలో హిందువులు పెద్ద ఎత్తున బ్యానర్లు జెండాలు ప్లకార్డులు ప్రదర్శించారు. ర్యాలీ మెయిన్ బజార్ గుండా దర్గా సర్కిల్ అంబేద్కర్ సర్కిల్ గుండా జరిగింది. హిందువులపై వెంటనే దాడులు ఆపాలి, దాడులకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి, రాయచోటి ఎస్ఐను సస్పెండ్ చేయాలి, హిందువుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తదనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం చేరుకొని కార్యాలయంలో డివిజనల్ పరిపాలన అధికారి గిరిధర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాలలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ చౌదరి, విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి, వేద వ్యాస్, రామకృష్ణ లు పాల్గొన్నారు.



## పిహెచ్‌సిలో గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు





**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్** మండలంలోని ఎన్ ఎస్ గేట్ పి. హెచ్. సి లో సోమవారం గర్భిణీ స్త్రీలకు డాక్టర్ రవి నాయక్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ కార్యక్రమం లో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రతి నెల 9వ తారీకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గర్భవతులకు వైద్య పరీక్షలు చేస్తారు. అందులో భాగంగా ఈ రోజు 50 మంది గర్భిణీలు ఆసుపత్రికి చేరుకుని వైద్య పరీక్షలు చేయించుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ రవి నాయక్ గారు గర్భిణీ స్త్రీలకు పలు సూచనలు సలహాలు ఇచ్చెను.ఈ సందర్భంగా సి. కె. పల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సొంత ఖర్చులతో ఈ రోజు గర్భిణీలకు మరియు ప్రాథమిక ఆరోగ్య సిబ్బందికి మొత్తం 100 మందికి భోజన సౌకర్యం కల్పించారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ రవి నాయక్ , ఎస్.ఐ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## 12న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

-పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు




**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి గోసంస్థ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలోఈనెల 12న నిరుద్యోగ యువతీయ వకులకు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి హరికృష్ణలు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేళాలో 5 కంపెనీల ప్రతినిధులుపాల్గొంటాయన్నారు. పది, ఇంటర్, డిప్లమా, డిగ్రీ, పీజీ పూర్తి చేసి 18 నుంచి 33 సంవత్సరాల వయస్సులోపు ఉన్న వారు అర్హులన్నారు. ఈ జాబ్మేళాకు ఎంపికైన వారికి జీతం నెలకు రూ.13వేలు నుంచి రూ.20వేలు ఇవ్వడం జరుగుతుందని, హైదరాబాద్, పెనుకొండ, పాలసముద్రంలో ఉద్యోగం చేయాల్సి ఉంటుందన్నారు. మేళాకు హాజరయ్యే అభ్యర్థులు బయోడేటాతోపాటు ఆధార్కార్డు, విద్యార్హత పత్రాలు తీసుకుని ఉదయం9గంటలకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 9182288465 నెంబర్కు ఫోన్చేయాలన్నారు.

## ఓపెన్ జిమ్ ఏర్పాటుకు స్థల పరిశీలన



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గల స్థానిక హైస్కూల్ నందు రాష్ట్ర బీసీ సంక్షేమం మరియు ఈ ఎస్ డబ్ల్యూ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు సోమవారం హై స్కూల్ గ్రౌండ్ లో ఓపెన్ జిమ్ పెట్టడానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ డివి ఆంజనేయులు, హిందూపూర్ పార్లమెంట్ కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, మండల కన్వీనర్ సిద్ద లింగప్ప, టిడిపి నాయకులు శ్రీరాములు, బాబుల్ రెడ్డి, శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, శివ శంకర్ యాదవ్, నాగరాజ్ యాదవ్, మద్దిలేటి, శంకర, నటరాజ చారి, ఆనంద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మా ఇంటికి వెళ్లే దారి సమస్య పరిష్కరించండి



**రొద్దం, మేజర్ న్యూస్ :** మా ఇంటికి వెళ్లే దారిని ఒక వ్యక్తి ఆక్రమించుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని రొద్దం పట్టణానికి చెందిన నాగార్జున, జయకృష్ణ, చంద్రశేఖర్, నందీశ్వర, సోమవారం తహసిల్దార్ ఉదయ శంకర్ రాజు కు విన్నవించారు. మండల కేంద్రంలోని టీచ్ పాఠశాల వద్ద ఉన్న నివాసం ఉన్న జగన్నాథప్ప, అంజినప్ప, ఇంటికి వెళ్లే దారిని సమీప వ్యక్తి ఆక్రమించుకొని చెత్తాచెదారం వేస్తూ దారి లేకుండా చేస్తున్నాడని తెలిపారు. వర్షం వస్తే నీళ్లన్నీ ఇంటి లోపలికి ప్రవేశించి దుర్వాసన వస్తుందని మేము ఎలా తినాలి ఎలా ఉండాలని ఆవేదన వ్యక్తం చేశారు. మా తాతలు ఈ దారిలోనే రాకపోకలు కొనసాగించే వారిని తెలిపారు. ఈ దారి సమస్యపై గతంలో అధికారులు చుట్టూ తిరిగి తిరిగి వేసారి పోయామన్నారు. తమ ఇంటికి వెళ్లే దారి అది ఒక్కటే అని అక్కడున్న స్థలాన్ని పరిశీలించి దారి చూపాలని తహసిల్దార్ వద్ద వేడుకున్నారు.

## చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటైన శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రోజు ఆలయ అర్చకులు స్వామివారికి పలు రకాల పుష్పాలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి దర్శన భాగ్యం కోసం ఆలయానికి విచ్చేసిన భక్తాధులకు అలయ అర్చకులు పళ పుష్ప తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం భక్తాధులు మాట్లాడుతూ.. కనువిందు చేసే విధంగా ప్రత్యేక అలంకరణతో స్వామి ఆశీస్సులు దర్శన భాగ్యం కలిగినందుకు మా జన్మ ధన్యమైందని తెలియపరిచారు.

## దోబీ ఘాట్ ఏర్పాటు చేయండి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్: దోబీ ఘాట్ ఏర్పాటు చేయాలని తహసీల్దార్ దేవేంద్ర నాయక్ కు రజక కులస్తులు వినతి పత్రం అందజేశారు. మండలంలో చాలా రజక కుటుంబాలు ఉన్నాయి. దోబీ ఘాట్ లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని రజక కులస్తులు తెలియజేశారు. పలు మార్లు అర్జీలు ఇచ్చా మని తెలియజేశారు. టిడిపి నాయకులు దండే రవిశంకర్ ఆధ్వర్యంలో బీసీ నాయకుడు రవి రజక కులస్తులు వినతి పత్రం సమర్పించారు.

## పేదల సొంతింటి కలను నిజం చేయాలి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు వీరాంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వివిధ పంచాయతీలకు సంబంధించి పేద ప్రజల కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇంటి పట్టాలు మంజూరు చేసి సొంత ఇంటి కలను నిజం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పథకానికి ఎం. కొత్తపల్లి గ్రామ పొలం సర్వే నెంబర్ 216 విస్తీర్ణం రెండెకరాల 271 సెంట్లు ప్రభుత్వ స్థలం ఉందని, ఈ సర్వే నంబర్లో భారతీయ జనతా పార్టీ కాలనీకి ఇంటి పట్టాలు మంజూరు చేసి మండలం లో పేద ప్రజలకు పట్టాలు మంజూరు చేయాల్సిందిగా తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు వీరాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల వెంకట రమణ, సుధాకర్, తెలుగు దేశం ప్రధాన కార్యదర్శి సురేష్, గంగన్న, రాజు, ఆకుతోటపల్లి కిష్టప్ప, పాల్గొన్నారు.

## గిరిజనులకు అన్యాయం చేయవద్దు

కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఇతర కులాలను ఎస్టీ జాబితాలోకి చేర్చి కులాల మధ్య చిచ్చులు పెట్టొద్దు.. గిరిజనులకు అన్యాయం చేయవద్దని కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బి రాంప్రసాద్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బోయ, వాల్మీకులను ఎస్టి జాబితా లోకి చేర్చాలని అసెంబ్లీలో ప్రకటన చేశారని తెలిపారు. నేటికీ గిరిజన తండాల్లో మౌలిక సదుపాయాలు లేవని, దానికోసం గిరిజనలు ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారని, ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేర్చితే మరింత నష్టపోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వాలు ,ఎమ్మెల్యేలు ఓటు రాజకీయాలు మానాలి. ఎస్టీలకు మరింతగా సంక్షేమాన్ని కొనసాగించేలా ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని పెడబల్లి ఉన్నత పాఠశాల ను ఎంపీడీవో అంజనప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని ఉపాధ్యాయుల హాజరు, నాడు - నేడు పనుల రికార్డ్స్ లను పరిశీలించారు. అలాగే తరగతి గదులను , స్కూల్ లోని సైన్స్ ల్యాబ్స్ ను సంద ర్శించి 6 ,7,8 తరగతుల విద్యార్థులతో మాట్లాడటం జరిగింది. విద్యార్థులతో మాట్లాడుతూ వారి లక్ష్యాలను తెలుసు కొని వాటిని సాధించే క్రమంలో ఎదురయ్యే అవరోధాలు ఎలా అధిరోహించలో చక్కగా



వివరిస్తూ , స్కూల్ లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. మధ్యాహ్న భోజన పథకం యొక్క నాణ్యతను పరిశీలించారు. క్రమం తప్పకుండా హాజరు అవుతూ చక్కగా చదువుకోవాలని పిల్లలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- పోస్టర్‌ను ఆవిష్కరించిన నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలకప్ప, వైఎస్ఆర్ పార్టీ నాయకులు**

మడకశిర, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టో లో చెప్పిన విధంగా విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్, వసతి దీవెన, విద్యా దీవెన పథకాలకు సంబంధించిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలని వైఎస్ఆర్సిపి నియోజకవర్గం ఈరలక్కప్ప, వైఎస్ఆర్సిపి నాయకులు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పట్టణంలోని సోమవారం వైయస్సార్ సర్కిల్ వద్ద వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రం లోని విద్యార్థులకు నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికై బుధవారం యువత పోరు కార్యక్రమానికి నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ వారు వైస్సార్సీపీ నాయకులు కోరారు. అనంతరం వారు పోస్టర్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ, రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నెలకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి ప్రభుత్వం చెల్లించాలని,, అదేవిధంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను కూటమిప్రభుత్వం ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఈరలకప్ప, రాష్ట్ర వక్కలిగా



కమిటీ చైర్మన్ రంగే గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనపల్లి నరసింహమూర్తి,బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, యాదవ్ మండల కన్వీనర్ రామిరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, కౌన్సిలర్ విక్రమ్, అన్సర్ ఫక్రుద్దీన్, సర్పంచులు కదిరేపల్లి నరసింహ మూర్తి,కరియాన్న, రంగనాథ్ ఎంపీటీసీలు కదిరేపల్లి నరసింహమూర్తి, మెలవాయి రామచంద్రప్ప, సీనియర్ నాయకులు తిమ్మప్ప, నాగభూషణ్ రెడ్డి బాలకృష్ణారెడ్డి, కురుబ శేషాద్రి, రంగనాథ్, లక్ష్మీ నరసింహ, అంజలి, తిప్పేస్వామి, హరిప్రసాద్, వద్రపాలెం మాజీ డీలర్ రెడ్డి డీలర్ మారుతి, తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ ఫైనాన్స్ గోల్మాల్ గోవిందా.?

**- లబోదిబోమంటున్న లబ్ధిదారులు**

తలుపుల, మేజర్ న్యూస్:మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ స్టార్ ఫైనాన్స్ లబ్ధిదారులను నిండా ముంచేసింది. మండల వాసులకు బిజినెస్, పర్సనల్, హౌసింగ్ లోన్ లో ఇస్తామంటూ శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం ఎదురుగా వెళ్లే దారిలో రెండవ అంతస్తు అద్దెకు ఓ గది తీసుకున్నారు. ఆ గదిలో కంప్యూటర్లో ఏర్పాటు చేశారు. స్థానికంగా ఉన్న యువతను ఉద్యోగం లోకి చేర్చుకొని వారిని గ్రామ గ్రామానికి తిప్పుతూ..మేము తలుపుల మండల కేంద్రంలో స్టార్ ఫైనాన్స్ కార్యాలయం ఉంది. మేము లోను సదుపాయం కల్పిస్తామని గ్రామాలకు వెళ్లి కరపత్రాలు పంచి ప్రజలను మోస పొచ్చారు. దీంతో ఇంకే ముంది ప్రజలు ఎగబడ్డారు. తమకు కావాల్సింది ప్రామాణి కంగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఉంటే చాలు.. ఎలాంటి షూరిటీ లేకున్నా లోన్ ఇస్తాం అంటూ కొంతమందిని అమాయకులు ఎర వేసి తమ కార్యాలయం కి రండి రుణం సదు పాయం కచ్చితంగా కల్పిస్తామన్నారు.10 వేలు నుంచి 10 లక్షల వరకు రుణం అందిస్తామనడంతో ప్రజలు ఎగబడ్డారు. లోన్ కావాలంటే కొంత ప్రాసెస్ ఫీజు ఉంటుం దని. ఆ ప్రాసెస్ ఫీజును కట్టించుకు న్నారు. ఈ వారంలో లోన్ ఇస్తాం రేపు వారంలో లోన్ ఇస్తాం రేపు నెలలో




లోన్ ఇస్తామంటూ కాలయాపన చేశారు. తీరా చూస్తే నకిలీ ఫైనాన్స్ అని తెలప డంతో లబ్ధిదారులు సోమవారం కదిరి కి వెళ్లి సిబ్బందిని నిలదీస్తున్నారు.ఈ సందర్భంగా లబ్ధి దారులు మాట్లాడు తూ మీ లోన్ వద్దు .. మీరు వద్దు మీ లోన్ వద్దు స్వామి మేము కట్టిన డబ్బులు మాకు తిరిగి వెనక్కి ఇవ్వండి అంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. కొంతమంది సమూహంగా కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా ఇవ్వాలని తెలు స్తోంది. చూడాలి ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన స్టార్ ఫైనాన్స్ పై పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది.

## అన్ని దానాలకన్న అన్నదానం మహా గొప్పది

పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 73 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో దాతలు ఓబులేసు, యంవి సుబ్బయ్య, బిజేపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారీ

నంబులపూలకుంట, మేజర్ న్యూస్: ప్రతి గురువారం చెత్త ను అమ్మి వచ్చిన సంపదను ఆయా గ్రామ పంచాయతీ లో జమ చేయనున్నట్లు ఎంపీడీవో అంజనప్ప, ఈఓ ఆర్ డి మాధవ రెడ్డి తెలిపారు. ఎన్ పి కుంట మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కింద చేపట్టడం జరిగింది. ప్రతి గ్రామ పంచాయతీ లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్దకు ప్రతిరోజు ఉదయం 6 గంటలకే క్లాప్ మిత్రాలు ఇంటింటి నుండి చెత్త సేకరించి ఎస్ డబ్ల్యూ పిసి వద్ద వేరు చేసి తడి చెత్త పొడి చెత్త రెండింటిని సంబంధిత తొట్లలో వేసి తడి చెత్తను వర్మీ తయారీకి ఉపయోగించే, పొడి చెత్తను ప్రతి గురువారం అమ్మకం జరిపి గ్రామ పంచాయతీ నిధులు వచ్చిన పైకము చలానా ద్వారా చెల్లించ బడును. ఇకమీదట ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగించాలని మన రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగా ప్రతిరోజు క్లాప్ మిత్రులు గ్రామపంచాయతీ లోని అన్ని ఆవాస గ్రామాలు తిరిగి ఇంటింట చెత్త సేకరిస్తుంది ఎక్కువ ఆవాస గ్రామాలు ఉన్న పంచాయతీ లో రోజు మార్చి రోజు చెత్త సేకరిస్తుంది. ఇందుకు సంబంధించిన సమాచారము అన్ని గ్రామాలకు



టామ్‌టామ్ ద్వారా గాని లేదా మైకు ద్వారా గాని తెలియజే యవలెను. దీనిపై ఐవిఆర్ఎస్ కాల్స్ కూడా వస్తాయి వారు చెత్త సేకరణ గురించి సమాచారం సేకరిస్తా రు. కాల్స్ వచ్చినప్పుడు చెత్త సేకరణ కు వస్తున్నారా? వస్తే ఎన్ని రోజులకు ఒక్కసారి వస్తారు? ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డు ఉన్నదా పనిచేస్తున్న దా అనే వివరాలు సేకరిస్తారు. కాబట్టి అందరూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు అలర్ట్ గా ఉండి చెత్త సేకరణ ప్రతి ఇంటి సేకరించే విధంగా చూడాలని తెలియజేశారు.

# పుట్టపర్తిలో నారా లోకేష్‌కు ఘన స్వాగతం






**పుట్టపర్తి / పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** కదిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. శ్రీ సత్య సాయి విమానాశ్రయా నికి నారా లోకేష్ ప్రత్యేక విమానం ద్వారా సోమవారం సాయంత్రం ఐదున్నర గంటలకు చేరుకున్నారు. నారా లోకేష్ కు విమానాశ్రయంలో శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న, హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు నిమ్మలకిష్టప్ప, బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు కొల్ల కుంట అంజనప్ప తదితరులు ఘన స్వాగతం పలికారు. దాదాపు అరగంట పాటు శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, జిల్లా అధికారులతో నారా లోకేష్ సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం రహదారి మార్గం గుండా శ్రీ సత్య సాయి విమానాశ్రయం నుంచి బుక్కపట్నం, ముదిగుబ్బ ల మీదుగా కదిరికి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక మంత్రి నారా లోకేష్ తొలిసారిగా జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి విచ్చేయగా ఆయనను చూడడానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. దాదాపు అరగంట పాటు విమానాశ్రయంలో మంత్రి నారా లోకేష్ జిల్లా రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు.



## యువత పోరు పోస్టర్లు ఆవిష్కరించిన సాకే శైలజానాథ్, తలారి రంగయ్య

### – 12న అనంతపురంలో 'యువత పోరు' విజయవంతం చేయండి

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో వైఎస్ఆర్ సీపీ ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యక ర్తలతో కలిసి యువత పోరు పోస్టర్లను మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ , మాజీ ఎంపీ తలారి రంగయ్య,సమన్వయకర్త వీరాంజనేయులు,ఎంపీపీ యోగేశ్వరి ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్‌సీపీ నిలుస్తుందని వారు తెలియజేశారు. ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం నుంచి 'యువత పోరు' ర్యాలీ ప్రారంభం అవుతుం దని, సప్తగిరి సర్కిల్, సూర్యనగర్ రోడ్డు మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందని వారు తెలియజేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ బొమ్మన శ్రీరామిరెడ్డి, వై. నారాయనరెడ్డి, సత్యనారాయన రెడ్డి, చామలూరు రాజగోపాల్ ,వంశీ గోకుల్ రెడ్డి,నూర్ మహమ్మద్ ,మర్తాడు ఆలీభాషా,శివపురం తిరుప తయ్య, రమణారెడ్డి, పూజారి వెంకట రమణ, శివ మ్మ, చౌడమ్మ, శకుంతలమ్మ, దాసరి వెంకట రమణ, రఘునాథ్ రెడ్డి, నరేంద్రరెడ్డి, శరత్ రెడ్డి, నాగులగుడ్డం ఆది, ఓబుళపతి, శ్రీకాంత్ రెడ్డి, సాకే లోకనాథ్ ,పూల ప్రసాద్ ,బోయ వెంకటప్ప,బెస్త ప్రసాద్ , మనోజ్ , మురళి, సర్పంచ్ గుజ్జల వెంకట్రా ముడు,నవీన్ , మల్లికార్జునరెడ్డి, జగన్ రెడ్డి, పుల్లప్ప, ఆంజనేయులు,రవికుమార్ నాయక్ పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు సకాలంలో పరిష్కరించాలి : ఎస్పీ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నిర్దిష్ట గడువులోపు చట్ట పరిధిలో అర్జీలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లాలోని పోలీస్ అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి సోమవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. జిల్లా ఎస్పీ నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారులు వారి రాతపూర్వకమైన అర్జీలను అందజేసి స్వేచ్ఛగా తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఫిర్యాదీదారులు ఇచ్చిన అర్జీలను స్వయంగా స్వీకరించి, వారి అర్జీలను పరిశీలించి, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరిస్తామని అర్జీదారులకు జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు. సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువు లోపు చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్ లకు, కార్యాలయాలకు వివిధ సమస్యలపై వచ్చే అర్జీదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారం కోసం తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పిజిఆర్ఎస్ సెల్ కు పంపాలన్నారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో ఈ రోజు కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 61 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సీపీ యువత పోరును విజయవంతం చేద్దాం

### – జడ్పీటీసి నీలం భాస్కర్



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది.. బాబు సూరిటీ– మోసం గ్యారెంటీ అనే విధంగా పాలన ఉన్నది అని బి కే ఎస్ మండల జడ్పీటిసి భాస్కర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ఆయా కాలేజీలకు చెల్లించకుండా చేతులు ఎత్తేయడంతో పేద విద్యార్థులు ఫీజులు కట్టలేక.. పరీక్షలు రాయలేక.. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. ఇవన్నీ కూటమి పార్టీలకు కనిపించవు.. మన పిల్లల భవిష్యత్తు కోసం ఈ మోసపూరిత ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 12న జరిగే యువత పోరులో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి


## ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలి : ఎస్పీ

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో ఫిర్యాదులపై చట్టపరిధిలో విచారణ జరిపి తగు సమయంలో బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ గారు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొని 55,ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పీ ఆదేశించారు. ఈ"ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యాక్రమం లో కుటుంబ కలహాలు భూ సమస్యలు , సైబర్ మోసాలు, ఉదో గం ఇప్పిస్తానని మోసాలు, ఆస్థి పంపకాలలు వంటి వాటిపై ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.





## మానవత్వం మూర్తీభవించిన మహా మనిషి సావిత్రిబాయి పూలే

### – బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అవిద్య, అంటరానితనం, మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, ముఖ్యంగా మానవత్వం మూర్తీభవించిన మహా మనిషి సావిత్రిబాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు కొనియాడారు. ఆమె వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం సంఘం కార్యాలయంలో ఆమె చిత్రపటానికి బీసీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న తన భర్త మహాత్మా జ్యోతిబా పూలే వద్ద ఓనమాలు దిద్ది, ఉన్నత విద్య నభ్యసించి, భర్త అడుగుజాడల్లో నడుస్తూ.. చదువు నేర్పేందుకు కంకణం కట్టుకున్న తొలి భారతీయ ఉపాధ్యాయిని చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అన్నారు. ఆదర్శ మహిళామణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కేశవ్ కుమార్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మనోజ్ కుమార్, విద్యార్థి విభాగం అనంతపురం నగర అధ్యక్షుడు భరత్ యాదవ్, కుమార్, విశ్వబ్రాహ్మణ నాయకులు గోపాలచారి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపచరితకుంట ఆక్రమణలను ఆపండి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని అతిపురాతనమైన వెయ్యేళ్ల చరిత్ర గలిగిన జంబుకేశ్వర స్వామి దేవాలయ పూజా కైంకర్యం (ఉపచారం) నిమత్తం నిర్మించిన కోనేరు, కాలక్రమేణ ఉపచరిత కుంట గా పిలువ బడుతున్న కుంట దేవాదాయ శాఖ నిర్లక్ష్యంతో పూడిక తీయలేక పోవడం, కోనేరును శుభ్రం చేయకపోవడం తదితర కారణాలతో శిథిలావస్తకు చేరింది. దీన్ని ఆసరాగా తీసుకున్న కొందు స్వార్థపరులు ఆక్రమించడానికి కుయుక్తులు పన్నారు. కావున ఉపచరిత కుంట ఆక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు దేవిరెడ్డి పల్లి రాజేష్ కార్యదర్శి మద్దిలేటి సత్యనారాయణ, కోశాధికారి మాదుగొండి మల్లికార్జున, సహకార్యదర్శి తట్టే నగేష్ తదితరులు సోమవారం తహసీల్దార్ నాగరాజును కోరుతూ వినతి పత్రం ఇచ్చారు.

### ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 6 వినతులు

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు వివిధ సమస్యలపై 6 వినతులు వచ్చినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. ఇందులో రెండు పట్టాదారు పాసుపుస్తకాల కోసం, 3 భూసర్వే కోసం, మరొకటి నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ నాయకులు నాగార్జున అర్జీ ఇచ్చారని తెలిపారు.

## కడప ఎంపీ అవినాష్ రెడ్డిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

### – ఆకుతోటపల్లికి చెందిన శేషానంద రెడ్డి తీవ్ర ఆవేదన



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి , భాస్కర్ రెడ్డి తన కుటుంబ వ్యవహారాల్లో జోక్యం చేసుకొని వేధిస్తున్నారని అనంతపురం నగర శివారులోని ఆకుతోటపల్లి ఇందిరమ్మ కాలనీకి చెందిన శేషానంద రెడ్డి ఆరోపించారు ఇవాళ అనంతపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సమస్యల పరిష్కార వేదికలో ఎస్పీ జగదీష్ కు కడప ఎంపీ అవినాష్ రెడ్డి భాస్కర్ రెడ్డి బాధితుడు ఫిర్యాదు చేశాడు. తన కుటుంబ వ్యవహారాల్లో జోక్యం చేసుకొని ఎంపీ అవినాష్ రెడ్డి భాస్కర్ రెడ్డి ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించాడు 2016లో పులివెందుల నియోజకవర్గం లోని సింహాద్రి పల్లికి చెందిన శ్వేతాను బాధితుడు శేషానంద రెడ్డి వివాహం చేసుకున్నాడు అయితే 2019 నుంచి మనస్పర్ధలతో విడిగా ఉంటున్నారు దీంతో బాధితుడు శేషానంద రెడ్డి భార్య శ్వేత పుట్టింటికి వెళ్ళిపోయింది అప్పటినుంచి ఎంపీ అవినాష్ రెడ్డి తనను మానసికంగా వేధిస్తున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశాడు. తన భార్యకు నచ్చజెప్పి తీసుకువెళ్లాలని సింహాద్రి పల్లి కు వెళ్లిన తనపై అప్పటి పులివెందుల సిఐ బాల మద్దిలేటితో తప్పుడు కేసు పెట్టించి కొట్టించారని ఆరోపించాడు. ఎంపీ అవినాష్ రెడ్డి భాస్కర్ రెడ్డి లపై కేసులు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని బాధితుడు ఎస్పీ ఎదుట మొరపెట్టుకున్నాడు.

# వేతన పెంపుతో కూడిన డిమాండ్లను పరిష్కరించాలి

## – సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో అంగన్వాడీల డిమాండ్

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఏళ్లతరబడి నిరసన, ధర్నాలు చేపట్టినా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం గాని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం గాని అంగన్ వాడీ సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని, వేతన పెంపుతో కూడిన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో ఉద్యమ బాట పడతామని అంగన్ వాడీ కార్యకర్తలు, హెల్పర్లు డిమాండ్ చేశారు. అంగన్ వాడీ సమస్యల పరిష్కారానికై స్టేట్ కమిటీ పిలుపు మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం వారు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్ వాడీలు గంటపాటు బైఠాయించి నిరసన తెలిపారు. అంగన్ వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, మిని సెంటర్లను మెయిన్ సెంటర్లు గా మార్చాలని, హెల్పర్లకు ప్రమోషన్లు కల్పించాలని, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అంగన్ వాడీ వర్కర్లకు కూడా అమలు చేయాలని, సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలగించాలని, అన్ని యాప్ లను కలిపి ఒకే యాప్ గా చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి యూనియన్ నాయకులతో సామరస్యంగా చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. అలా కాకుండా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం లా మొండిగా వ్యవహరించి, అణగదొక్కే ప్రయత్నాలకు పాల్పడితే ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపజేసి, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు రాజీలేని పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమానికి సీపీఎం సీనియర్ నాయకులు ఎన్. నాగరాజు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం. మల్లికార్జునలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సెక్టార్ లీడర్లు చంద్రకళ, కృష్ణవేణి, మెహ్రూన్, రుద్రమ్మ, మల్లక్క, రాధిక, శోభ, ఉలిగమ్మ అనురాధ, రూప, లలిత తదితరులు పాల్గొన్నారు.



### ఆదుకుంటామని అక్రమ అరెస్టులా?

**బి. మల్లికార్జున, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి**



ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్ వాడీలు పెంచమని డిమాండ్ చేస్తున్న కనీస వేతనం రూ.26 వేలకు పెంచే బాధ్యత తీసుకుంటామని చెప్పిన కూటమి ప్రభుత్వం, అందుకు విరుద్ధంగా చలో విజయవాడకు వెళుతున్న అంగన్వాడీలను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం, నిర్బంధించడం, హౌస్ అరెస్టులు చేయడం సిగ్గుచేటు. ఆదుకుంటామని చెప్పిన మాట ప్రకారం అంగన్ వాడీల డిమాండ్లు పరిష్కరించాలి. లేని పక్షంలో ఉద్యమాలను దశల వారిగా ఉధృతం చేస్తాం.

### జగన్ ప్రభుత్వం అంగన్‌వాడీలను క్షోభకు గురిచేసింది?

**– మేరీ, కార్యదర్శి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, రాయదుర్గం**




గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా అంగన్ వాడీలను క్షోభకు గురిచేసింది. 42 రోజుల పాటు ధర్నాలు, నిరసనలు, నిరాహార దీక్షలు చేపట్టినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది. చివరకు ఎస్మా ప్రయోగం తో భయపెట్టాలని చూసింది. అయినా మేము వెనుకంజ వేయలేదు. చివరికి 2024 జూలై నెల నుండి రూ.3,500 ల వేతనం పెంచుతామని చెప్పి వంచించింది. ఈ ప్రభుత్వం అలా చేయదని భావిస్తున్నాం. గ్రాట్యుటీ పెంచడంతో పాటు, కనీసం వేతనం రూ.26 వేలకు పెంచుతుందని ఆశిస్తున్నాం.. మా న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని విజయ వాడకు బయలుదేరిన అంగన్ వాడీలను ఎక్కడికక్కడ నిర్బంధించడం నోటీసులు జారీ చేయడం, సెక్టార్ మీటింగ్ పేరుతో ఉద్యమాలను అణగదొక్కాలని చూస్తే సహించేది లేదు.

# ప్రపంచ గ్లకోమావ్యాధి వారోత్సవాలు




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గ్లోకోమావ్యాధి వారోత్సవాల అవగాహన సదస్సు నిర్వహించారు.

మానవ అవయవాలు అన్నింటి లో అత్యంత ప్రధానమైనవి కళ్ళు అందుకే సర్వేంద్రియానం నయనం ప్రధానం అని అన్నారు. కంటి చూపు లేకపోతే బాహ్య ప్రపంచం చీకటిమయం. ప్రపంచంలో మానవునికి కంటి చూపు లేదంటే అది వారి శాపంగా సమాజం అవహేళన చేస్తుంది. కానీ అది వారి లోపంగా మనము గుర్తించాలి ఆ లోపాలను సరిదిద్దే అవకాశం నేటి వైద్యశాస్త్రంలో ఎంతో పరిణితి చెంది ఎన్నో అపూర్వ అవకాశాలు అందించారు. అందుకే మనం కళ్ళను నిత్యం కాపాడుకునేందుకు శ్రమించడం ఎటువంటి వ్యాధులకు గురికాకుండా శ్రద్ధ తీసుకొని ప్రతి ఆరు నెలలకు ఒకసారి నేత్రవైద్యును సంప్రదించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి వ్యాధిన పడి కంటి చూపులు కోల్పోకుండా జాగ్రత్తలు వహించాలి

### గ్లకోమా అంటే ఏమిటి

గ్లూకోమా అనేది కళ్ళకు సంబంధించిన వ్యాధి కంటి యొక్క డ్రైనేజీ పదార్థాలు సరిగ్గా పనిచేయకపోవడం వలన కంటి లోపల పీడనం పెరిగి ఆప్టిక్ నరానికి హాని కలిగిస్తుంది ప్రారంభ దశలో క్రమేనా చూపు కోల్పోవచ్చు ఈ వ్యాధి బారిన వారిలో చాలామందికి వ్యాధి వచ్చినట్లు తెలియదు. దీనిని తెలుసుకొని లేదా చికిత్స చేయించు కొననిచో శాశ్వతంగా చూపుకోల్పోవచ్చు కొత్తలో ఈ వ్యాధిని కంటి ఒత్తిడి పరీక్షించి గుర్తించవచ్చు ఈ ప్రక్రియనే ఇంట్రాక్యులర్ ప్రెషర్ అంటారు. ఆరోగ్యకరమైన కన్ను ఆక్వియస్ అనే ద్రపదార్థాలు ఉత్పత్తి చేస్తుందనీ మరియు అదే స్థాయిలో డ్రైన్ చేస్తుంది ఈ డ్రైనేజ్ ప్రక్రియను అడ్డుకోబడినప్పుడు అధిక ఒత్తిడి వచ్చి ద్రవం సాధారణ స్థాయిలో బయటకు వెళ్లదు దీని ద్వారా పెరిగిన వత్తిడి ఆప్టిక్ నరానికి ఎదురుగా తోస్తుంది తద్వారా కన్నుకు నష్టం కలిగే అవకాశం ఉంది. దీని వల్ల క్రమంగా కంటిచూపు కోల్పోవచ్చు

### గ్లకోమా ఎవరికి వస్తుంది

కుటుంబంలో గ్లోకోమా చరిత్ర ఉన్న వారికి మధుమేహ వ్యాధి ఉన్నవారికి బీపీ ఉన్నవారికి దీర్ఘకాలిక స్టెరాయిడ్ వాడే వారికి ప్రమాదాలలో కంటి గాయాలు అయినప్పుడు గ్లూకోము ఎలా కనుగొనవచ్చును గ్లకోమాని కనుగొనడానికి కంటి వైద్యుడి చే పూర్తి వైద్య పరీక్షలు చేయించుకోవడం ఉత్తమ మార్గం సంపూర్ణ కంటి పరీక్షలో కంటి వత్తిడి కొంత కంటి డ్రైనేజీ ప్రక్రియ ఆప్టిక్ నరాన్ని పరీక్షించడం కంటి విజువల్ ఫీల్డ్ పరీక్షలు ద్వారా కంటి చూపును పరిశీలించి గ్లోకోమాను గుర్తిస్తారు. గ్లోకోమాకు చికిత్సలు ఈ వ్యాధి వచ్చినట్లు గుర్తించిన వెంటనే కంటి ఒత్తిడిని తగ్గించడమే దీని ప్రధాన చికిత్స దీర్ఘకాలిక నియంత్రణ ఇచ్చే కంటి చుక్కల మందు , మాత్రలు వాడకం చాలా ముఖ్యం కొన్ని సందర్భాల్లో సశర చికిత్స కూడా చేయవలసి వస్తుంది ,క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయించుకోవాలి.

ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా డిపిఎం డాక్టర్ అనురాధ పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ జోష్నా ఆప్తాల్మికి అసిస్టెంట్ అనిల్ పీహెచ్ఎన్ లలిత కుమారి సూపర్వైజర్ చంద్రకళ ఎంఎల్ హెచ్పిలు , పిహెచ్సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాలలో రబీ సీజన్ పంట నమోదు జాబితా - ఏవో

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఈ ఏడాది రబీ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలను సామాజిక తనిఖీ కోసం వ్యవసాయ సిబ్బంది పంట నమోదు చేసి జాబితాలను అన్ని గ్రామ రైతు సేవా కేంద్రాల వద్ద ప్రదర్శించడం జరిగిందని ఏవో జె.శశికళ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబితాలో రైతులకు ఏవైనా అభ్యంతరాలున్నా ఈనెల 10 నుండి 15వ తేదీ లోపు రాతపూర్వకంగా రైతుల నుంచి స్వీకరించి, అభ్యంతరాలను సరి చేసి 22న రైతు సేవా కేంద్రాలల్లో తుది జాబితాలను ప్రదర్శించనున్నట్లు ఆమె తెలిపారు.ఈ విషయాలను మండలంలోని రైతులను గమనించాలని ఏవో కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు అలైఖ్య, మురళీకృష్ణ పాల్గొన్నారు.

## సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణానికి భక్తులు భారీ విరాళాలు..

### ముందుకు వస్తున్న దాతలు



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం కూడేరు నందు మహా పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి వారి నూతన రథోత్సవం, నూతన రథం నిర్మాణము కొరకు స్థానిక మండల కేంద్రం కూడేరు నుండి దాతలు భారీగా విరాళాలు నిర్వాహకులకు అందజేస్తున్నారు, ఈ సందర్భంగా తోపుదుర్తి బ్రదర్స్ కుటుంబ సభ్యులు, వారి పితృమూర్తులు అయిన తల్లి తోపుదుర్తి నారాయణమ్మ, తండ్రి తోపుదుర్తి అక్కలప్ప జ్ఞాపకార్థం వీరి జ్ఞాపకార్థం స్థానిక ఎంపీటీసీ తోపుదుర్తి వెంకటలక్ష్మి, వైసిపి నాయకుడు తోపుదుర్తి రామాంజనేయులు ఆధ్వర్యంలో 50వేల 116 రూపాయలు నూతన రథము నిర్వాహకులకు ఆలయ అర్చకుడు మహేష్ స్వామికి నగదు అందజేశారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు ప్రత్యేక పూజలు చేసి నిర్వాహకులతో కలిపి తోపుదుర్తి వారిని సన్మానించారు, అలాగే జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ నెంబర్ వై అలివేలమ్మ, ఆమె భర్త వై లక్ష్మీనరసప్ప, 50వేల 116 నగదును విరాళముగా నిర్వాహకులకు ఆలయ అర్చకుడు మహేష్ స్వామికి, నూతన రథం నిర్వాహకులు కరణం నాగరాజుకు అందజేశారు, ఈ సందర్భంగా నిర్వాహకులు విరాళాలు అందజేసిన దాతలను ప్రత్యేక పూజలు ఏర్పాటుచేసి శాలువా పూలహారాలతో అభినందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, వైయస్సార్సీపి మండల ప్రధాన కార్యదర్శి తోపుదుర్తి రామాంజనేయులు మాజీ ఆలయ కమిటీ చైర్మన్ నూతన రథం నిర్వాహకులు కరణ0నాగరాజు, రామదుర్గం కిష్టప్ప, కుమ్మర ఓబలప్ప, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు..

## అన్న నుండి ప్రాణహాని ఉందని తమ్ముడు ఎస్పీకి ఫిర్యాదు

అనంతపురం మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆస్తిగా ఉన్న భూమిని గత 25 సంవత్సరాలకు పైగా అనుభవించడమే కాకుండా తనకు వాటా ఇవ్వనని తన అన్న తిప్పేస్వామి బెదిరిస్తున్నాడు. రాయదుర్గానికి చెందిన శీలా చంద్రశేఖర్ అనే వ్యక్తిని అడ్డుపెట్టుకొని అన్నావదినలు జట్టి నాగవేణి, తిప్పేస్వామి తనను నానా దుర్భాషలాడుతూ.. భయపెడుతున్నారని గంగాధర్ బాబు జిల్లా పోలీసుల వద్ద వాపోయాడు. సోమవారం అనంతపురంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో తనకు, తన భార్యకు ప్రాణహాని ఉందని, ఉమ్మడి ఆస్తిలో సమాన వాటా కల్పించాలని జిల్లా ఎస్పీని వేడుకొంటూ వినతిపత్రం సమర్పించాడు. జిల్లా పోలీసులు తనకు న్యాయం చేయాలని గంగాధర్ కోరారు.

## దివ్యాంగుడికి బియ్యం వితరణ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండలంలోని సున్నం పల్లి పంచాయతీ నందివారిపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు ఆంజనేయులుకు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో బియ్యం, సరుకులు అందజేశారు. దివ్యాంగుడు ఆంజనేయులు వేలు ముద్ర చూపకపోవడంతో బియ్యం అందలేదని చిన్నారితో విల్ చైర్ ద్వారా రెవెన్యూ కార్యాలయానికి చేరుకుని గ్రీవెన్స్ లో వినతిపత్రం వచ్చారు. దీనిని గమనించిన ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు ఆలయానికి దాతలు అందించిన 25 కేజీల బియ్యం ప్యాకెట్ ను తహశీల్దార్ అనంతచారి సమక్షంలో అందించగా విఆర్ఏ శీనా కందిపప్పు, నాగరాజు 10 కేజీల బియ్యం,భోజనం, ప్రయాణ ఖర్చులకు టైలర్ నిజాం,వార్త విలేకరి శ్రీనివాసులు తదితరులు నగదు అందజేశారు. ఈకార్యక్రమంలో మీసేవ సుధాకర్, విఆర్ఓ కొండప్ప, విఆర్ఏ రంగప్ప, జయరాం రెడ్డి,పీట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ కలిగిన కోచింగ్ సెంటర్లకు

# ఉచిత డిఎస్సీ శిక్షణ కేటాయించాలి

### - జిల్లా కలెక్టర్‌కు డిఎస్సీ అభ్యర్థులు, ఎస్సీ,ఎస్టీ విద్యార్థి సంఘాల నాయకులు వినతి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలో అత్యున్నత, అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ ఉన్న, డిఎస్సీలో మంచి ఫలితాలు సాధించిన కోచింగ్ సెంటర్లకే జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఎస్సీ విద్యార్థులకు అందిస్తున్న ఉచిత డిఎస్సీ శిక్షణకు ఎంపిక చేయాలని సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ డా.వినోద్‌కుమర్ ఎస్సీ డిఎస్సీ అభ్యర్థులు, జిల్లా ఎస్సీ,ఎస్టీ విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా డిఎస్సీ అభ్యర్థులు, సంఘాల నాయకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా కేంద్రంలో మూడు,నాలుగు డిఎస్సీ కోచింగ్ సెంటర్లల్లోనే మంచి ఫ్యాకల్టీ ఉండటంతో ఎక్కువగా ఆ కేంద్రాల్లోనే డిఎస్సీ శిక్షణ కోసం అభ్యర్థులు మొగ్గుచూపుతున్నారని, అక్కడ శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులకే గతంలో డిఎస్సీకు ఎంపికై ఉద్యోగాలు సాధించిన వారు ఉన్నారన్నారు. గత ఐదు సంవత్సరాలుగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో వేల మంది ఎస్సీ అభ్యర్థులు టెట్‌లో అర్హత సాధించిన వారు ఉన్నారని, కేవలం ఒకటి, రెండు కోచింగ్ సెంటర్ల ద్వారా ఉచిత డిఎస్సీ శిక్షణ సరిపోరని, మరిన్ని ఉచిత డిఎస్సీ శిక్షణ కేంద్రాలను పెంచి ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉచిత డిఎస్సీ శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు ఏకపక్షంగా డిఎస్సీ అభ్యర్థుల ప్రాధాన్యతను పరిగణలోకి తీసుకోకుండా డిఎస్సీ శిక్షణకు కోచింగ్ సెంటర్లను ఎంపిక చేస్తే సహించమన్నారు. డిఎస్సీ అభ్యర్థులతో కలసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు ప్రసాద్,అప్ప అనంతపురం జిల్లా అధ్యక్షుడు బంగి ఓబుళపతి,ఎంఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నె చిరంజీవి,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న, ఎమ్మార్పీఎస్ చిన్న పెద్దన్న,ఎమ్మార్పీఎస్ శీనా,ఎస్సీ ఎస్టీ ప్రజా సమైక్య మద్దెల చెరువు మల్లి, జై భీమ్ రామాంజనేయులు, డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

## సత్య సాయి జిల్లా కేంద్రంలో శాశ్వత భవనాలు, సిబ్బందిని కేటాయించాలి

### - అసెంబ్లీలో కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లాకు శాశ్వతమైన ప్రభుత్వ భవనాలు సిబ్బందిని కేటాయించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. శాసన సభ లో సోమవారం ప్రశోత్తరాల సందర్భంగా సత్యసాయి జిల్లా పుట్టపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ భవనాలు శాశ్వతంగా నిర్మించాలని ,వాటికి స్థల సేకరణ చేసి ప్రభుత్వం ద్వారా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏప్రిల్ 4న 2022 నూతన జిల్లాలను ఏర్పాటు చేసింది.అయితే ప్రభుత్వ భవనాలు కానీ నిధులు కానీ ఎక్కడ నయా పైసా మంజూరు కాలేదని. నూతన జిల్లాకు కనీసం తగినంత సిబ్బందిని కూడా కేటాయించలేదనీ. నూతన జిల్లాలకు స్థలాలను సేకరించి శాశ్వతమైన ప్రభుత్వ భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సభ ద్వారా సంబంధిత మంత్రిని ప్రత్యేకంగా కోరారు.సత్యసాయి జిల్లాలో కొత్తగా ఏర్పాటు అయిన కలెక్టరేట్ ఇతర భవనాలు సత్తసాయి ట్రస్ట్ భవనాలలో కొనసాగుతున్నాయని ప్రత్యేకంగా గుర్తు చేశారు. ప్రభుత్వం త్వరగా జిల్లా కేంద్రంలో నూతన కలెక్టరేట్ తోపాటు సుమారు 52 డిపార్ట్మెంట్లో కార్యాలయాలను నిర్మించి వాటికి తగినంత సిబ్బందిని ఆ కార్యాలయాల్లో మౌలిక వసతులను కల్పించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరారు. నూతన జిల్లాలకు ప్రభుత్వ భవనాలు స్థల సేకరణ సిబ్బంది కొరతపై ప్రభుత్వం పరిశీలన చేస్తుందని తప్పకుండా వాటికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని సంబంధిత మంత్రి హామీ ఇచ్చారు.

## వదాన్య టాలెంట్ టెస్ట్‌లో హాస్టల్ విద్యార్థి ప్రతిభ

### - మధూడి బీసీ బాయ్స్ హాస్టల్ విద్యార్థి ఎం. ప్రణీత్ కుమార్.




అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని మధూడి గ్రామం ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ఉంటూ మధూడి జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న ఎం. ప్రణీత్ కుమార్ ఇటీవల నిర్వహించిన వదాన్య టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరచి మండల టాపర్ నిలచి రూ. 4వేల రూపాయల నగదు బహుమతి సాధించారు. ఈ సందర్భంగా వదన్య టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రం అందుకుని వసతి గృహానికి వన్నెతెచ్చిన ప్రణీత్ కుమార్ కు ఆ హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష అభినందించారు. అనంతరం వార్డెన్ మాట్లాడుతూ ప్రణీత్ కుమార్ స్వగ్రామం కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని కంబదూరు మండలం కొత్తపల్లి గ్రామం నుండి మన ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ చదువుతున్న ఇటు పాఠశాలకు వసతి గృహానికి అటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు ప్రణీత్ కుమార్ భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో టాలెంట్ టెస్ట్ లలో పాల్గొని ప్రతిభ కనబరిచి ప్రశంసాపత్రాలను అందుకోవాలని ఆకాంక్షించారు.

## వ్యక్తిపై కట్టెలతో దాడి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారు లోని కోడిమీ కొట్టాలలో ఆరిఫ్ అనే వ్యక్తిపై శివమ్మ తో పాటు మరి కొంతమంది కట్టెలతో దాడి చేసి గాయపరిచిన సంఘటన సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. కొడిమి కొట్టాలకు చెందిన శ్రీకాంత్ అతని అత్త శివమ్మలు ఘర్షణ పడుతుండగా వారిని వారించే క్రమంలో ఆరిఫ్ వెళ్ళాడు. దీంతో ఒక్కసారిగా అతనిపై జరగాల్సిన దాడికి సంబంధించి ఆరిఫ్ తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తము తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మోడల్ స్కూల్లో చేరే విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ క్లాస్



అగళి మేజర్ న్యూస్ : స్థానిక మోడల్ స్కూల్లో 6 వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు నేడు 11వ తేదీ మంగళవారం నుంచి ఉచితంగా ప్రత్యేక కోచింగ్ క్లాస్ లను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ జాఫర్ తెలిపారు. 6 వ తరగతిలో అడ్మిషన్ల కోసం ఫిబ్రవరి 25 నుంచి వెబ్ సైట్ ప్రారంభమైందని దరఖాస్తు చేసుకోవడానికి ఆన్ లైన్ లో మార్చి 31వ తేదీ ఆఖరు తేదీ అని ప్రిన్సిపల్ జాఫర్ తెలిపారు. ఆరవ తరగతిలో 80 సీట్లు కొరకు ఏప్రిల్ 20వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని ఆయన తెలిపారు. కావున నేటి నుంచి ప్రతి రోజు మోడల్ స్కూల్లో సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు ఉచితంగా ప్రత్యేక కోచింగ్ క్లాసులు నిర్వహించబడనని ప్రిన్సిపాల్ తెలిపారు.

## తలుపులలో మూగబోతున్న బిఎస్ఎన్ఎల్ సేవలు

**– నెట్వర్క్ లేక అవస్థలు పడుతున్న వినియోగదారులు**



తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో బిఎస్ఎన్ఎల్ సేవలు రోజురోజుకు మూగబోతున్నాయి. గత వారం రోజులగా ఇదే దుస్థితి సిగ్నల్ లేక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దిష్టిబొమ్మలాగా బిఎస్ఎన్ఎల్ టవర్ మారుతోంది. ప్రభుత్వ కార్యాలయంలో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ అందగా ఎక్కడ పనులు అక్కడే మ్రు గ్గుతున్నాయి. మండల కేంద్రంలో నడి బొడ్డున పేరుకే బిఎస్ఎన్ఎల్ టవర్ ఉందని సేవలపై ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. అరకొర సిగ్నల్ రావడం తిరిగి వెంటనే సిగ్నల్ అందకపోవడం మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు వాపో యారు. సంబంధిం చిన అధికారులు తెలియజేయడంతో నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సిగ్నల్ వచ్చేలాగా చూడాలని మండల బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు కోరుతున్నారు.

## పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**– డిపో మేనేజర్ రామ సుబ్బయ్య కు వినతి అందచేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు.**



మడకశిర,మేజర్ న్యూస్ : స్థానిక పట్టణం లోని ఆర్టీసీ డిపో వద్ద ఎంఆర్పి ఎస్ నాయకులు పల్లె ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆర్టీసీ డిపో మేనేజర్ రామసుబ్బయ్యకు సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు వినితి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు టైగర్ వన్నూరు స్వామి మాట్లాడుతూ, సమయానికి బస్సులు లేకపోవడంతో విద్యార్థులు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సమయానికి బస్సులు రాక ప్రయాణికులు ఆటోలలో ప్రయాణిస్తున్నారన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఆటో డ్రైవర్లు ఎక్కించుకోవడం ద్వారా ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కావున. పల్లె ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించి ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు టైగర్ వన్నూరు స్వామి , ఉపాధ్యక్షులు ఎల్లోటి రామాంజనేయులు,మడకశిర తాలూకా అధ్యక్షులు టి చందు, మండల అధ్యక్షులు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల హక్కుల చట్టం పుస్తకం ఆవిష్కరణ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం మహిళా పోలీస్ స్టేషన్లో సి ఐ జి. వెంకటేశ్వర్లు చేతుల మీదుగా దివ్యా%శీ%గుల హక్కుల చట్టం (తెలుగు అనువాద), 2016 పుస్తకం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పిఎండి షఫీ లీగల్ అడ్వైసర్ "జెన్నే ఆనంద్" ఉమ్మడి అనంతపురం జిల్లా కో-ఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి మరియు కార్యదర్శి రసూల్, జిల్లా అధికార ప్రతినిది ఈశ్వర్, జిల్లా మాహిళా నాయకురాలు లక్ష్మీదేవి, మరియు చంద్ర, వెంకటేష్, గోపాల్, గోవిందమ్మ ఇతర దివ్యాంగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం జిల్లాలో మహిళ వికలాంగురాలు పైన అనేక చోట్ల దాడులు, అత్యాచారాలు జరుగుతున్న నేపథ్యంలో ఇక్కడ సిఐ గారిని ప్రత్యేకంగా కలవడం జరిగింది. అంతేకాకుండా 2016 వికలాంగుల హక్కుల చట్టంలోని సెక్షన్లను విరివిగా ఎఫ్ఐఆర్ చేసి కేసు బుక్ చేయాలని సార్ గారితో చెప్పడం జరిగింది. స్పందించిన సిఐ గారు కచ్చితంగా వికలాంగులకు సరైన న్యాయం చేస్తామని దివ్యాంగులు ఎవరొచ్చినా కూడా అందరికీ కచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది.



## శింగనమల మండలంలో సీపీఐకి భారీ షాక్..!

**– సిపిఐ నుండి 150 కుటుంబాలు సీపీఐ ఎంఎల్ – న్యూ డెమోక్రసీ పార్టీలో చేరిక**

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంలో సీపీఐకి భారీ షాక్ తగిలింది.మండలంలో కొంతమంది సీపీఐ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఇతర బూర్జువా పార్టీలతో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకుని సీపీఐని నాశనం చేస్తున్నారని ఈ విషయాన్ని జిల్లా నాయకులకు తెలియజేసినా వారు కూడా వారికే వత్తాసు పలుకడంతో తామంతా సీపీఐ ని వదిలిపెట్టి వేరే పార్టీలో చేరుతున్నట్లు తరిమెల రామాంజనేయులు తెలియజేశారు.మండలంలో సీపీఐ ఇతర అనుబంధాల సంఘాలు మరియు రైతు సంఘం పార్టీల నుండి 150 కుటుంబాలు సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తరిమెల నాగిరెడ్డి కూలీ సంఘం పార్టీలో చేరినట్లు తెలియజేశారు. మరో 80 కుటుంబాలు చేరడానికి సిద్దంగా వున్నాయని తెలియజేశారు సీపీఐ నాయకులు తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో దాదాపు 150 కుటుంబాలు తమ పార్టీలో చేరినట్లు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ప్రభాకర్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ పార్టీలో ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో వారంతా తమ పార్టీపై నమ్మకంతో న్యూ డెమోక్రసీ పార్టీలో చేరారని తెలిపారు.తప్పకుండా వారి నమ్మకాన్ని నిలబెడుతూ



ప్రజా,రైతు,కూలీల సమస్యలపై అలుపెరగని ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు.తరిమెల నాగిరెడ్డి పేరుకు అనంతపురం జిల్లాతో పాటు శింగనమల నియోజకవర్గంలో పూర్వ వైభవం తీసుకవస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు జాయింట్ సెక్రెటరీ కృష్ణ ఐఎఫ్టియు జిల్లా సెక్రెటరీ యేసురత్నం, వీరనారప్ప, రామాంజి,శంకరయ్య, స్వరనాగప్ప, లక్ష్మిరంగయ్య, శ్రీనివాసులు,దైవయత్నం, ముని,రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా అనర్థాలపై ప్రజలకు అవగాహన

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి పెద్ద తండా గ్రామం లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ నాగముద్దయ్య జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి గోవింద నాయక్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలలో నాటు సారా అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పుట్టపర్తి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా కళాకారులచే దాటు సారా తాగడం వలన వచ్చే ఆరోగ్య సమస్యలు తదితరు అంశాల పైన సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారులు నాటు సారా వినియోగం వల్ల వచ్చే దుష్ప్రభావాలు నాటు సారాయి, అక్రమ మద్యం తయారీ చేయడం, రవాణా చేయడం అమ్మడం విధించబడే శిక్షల గురించి గ్రామాల



ప్రజలకు తెలియజేశారు. ఫారెస్ట్ అధికారులు , సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ,స్వయం సహాయక సంఘాల సభ్యులు , పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయం వద్ద దంపతుల ఆందోళన

**– పోలీసులు వేధిస్తున్నారంటూ ఆరోపణ**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద బుక్కరాయసముద్రం కు చెందిన దంపతులు రేఖారాణి, రాజు ఆందోళనను వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకొని తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. తాము 2020 సంవత్సరంలో ప్రేమించి వివాహం చేసుకున్నామని తెలిపారు. తాము వేరువేరు కులాలకు చెందిన వారు అవడంతో తమ కుటుంబ సభ్యులు తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ అంశానికి సంబంధించి ఇరు వర్గాలతో పోలీస్ స్టేషన్ లో పంచాయితీలు చేసి ఇరువర్గాల వారిని సముదాయించి పంపించడం జరిగిందని తెలిపారు. అయితే రాజు పై రేఖ రాణి వారి కుటుంబ సభ్యులు దాడి చేసి చేతిని విరిచేసారని తెలిపారు. అనేకసార్లు దాడులకు పాల్పడి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. ఈ అంశంలో అనేకసార్లు పోలీస్ స్టేషన్ కు వెళ్లి పంచాయతీలు చేసి పంపించారన్నారు. ఇటీవల చోటు చేసుకున్న అనేక అంశాలకు సంబంధించి ఇరు వర్గాలపై కేసులో నమోదు చేశారన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున తమ ఇళ్లలోకి పోలీసులు వచ్చి ఇష్టానుసారంగా వ్యవహరించి తమను అరెస్టు చేస్తున్నారని తాము ఎలటి తప్పు చేయకపోయినా తమలను దోషులుగా చిత్రీకరించి తమను తీవ్ర ఇబ్బందులకు గురి



చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాము అనేకసార్లు జిల్లా పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లామని తమను తమ కుటుంబ సభ్యులు చంపేందుకు కూడా వెనుకాడడం లేదంటూ తమకు ప్రాణహాని ఉందని విన్నవించామని తెలిపారు. కానీ పోలీసులు మాత్రం ఒక వర్గం వారికే న్యాయం చేస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ తమకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. తమకు ప్రాణహాని ఉందని ప్రాణాలను కాపాడాలని వేడుకున్నారు. అనంతరం వారిని పోలీసులు అక్కడి నుంచి అరెస్టు చేశారు. ఈ అంశం లో పోలీసులు ఇరువర్గాల మీద కేసులు నమోదయ్యాయని ప్రస్తుతం ఆ దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు.

## రైతులు భూసార పరీక్షలు చేయించుకోండి

అగళి మేజర్ న్యూస్: రైతులు తప్పనిసరిగా తమ భూములకు భూసార పరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఇరిగేపల్లి, అగళి మధుడి, ఇనగలూరు, రైతు భరోసా కేంద్రాల్లో సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు నత్రజని, భాస్వరం, పొటాషియం, ప్రతి పంటకు వేయాల్సి ఉంటుందని కావున భూసార పరీక్షలు చేస్తే ఏభూములకు ఏ ఎరువులు వాడాలి, అనే అంశాలను తెలియపరుస్తామని ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు సలహాలను అందించారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

## – వన్ సర్వే నెంబర్ – వన్ ఇ- ఫైల్ విధానం అమలు చేయాలి – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురము మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, ఆనంద్, రామ్మోహన్, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 419 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం గ్రామంలోని మారుమూల నిరుపేద కుటుంబాలకు చేరే విధంగా చూడాలని, ఆ విధంగా అధికారులు ప్రణాళిక తయారు చేయాలన్నారు. అదేవిధంగా గ్రామంలో ఉండే ప్రజలకు ఎవరికి ప్రభుత్వ పథకాలు లభించలేదో గుర్తించి, అర్హత గల వారికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలన్నారు. మండల అభివృద్ధి అధికారి, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో స్థాయిలో వీటిని అమలు అయ్యే విధంగా చూడాలని, అలాగే గాంధీ చెప్పినట్టు వరుసలో చివరన ఉన్నటువంటి వారికి కూడా ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఆ విధంగా మీరు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలకు తయారు చేయాలని అన్నారు. అలాగే ప్రభుత్వంపై ప్రజలందరికీ భరోసా కల్పించే విధంగా ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని తెలిపారు.

ప్రతి నెల మూడవ శనివారము స్వచ్ఛభారత్ – స్వచ్ఛ ఆంధ్ర దివస్ అని గౌరవ ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగిందని, అందులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం, ప్రతి జిల్లా, మండల స్థాయి కార్యాలయంలో వివిధ పనులు చేపట్టాలని, వాటి ద్వారా జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు బాగుపడాలని తెలిపారు. జిల్లాలలో వివిధ ప్రభుత్వ పథకాల అమలు చేస్తున్నాయో దానిని బట్టి ముఖ్యమంత్రి జిల్లాలకు ర్యాంకులను ఇవ్వడం జరుగుతుందని, ఈ నెలలో జిల్లా



కలెక్టర్ల సమావేశం ముఖ్యమంత్రి నిర్వహించే అవకాశం ఉందని, గత కలెక్టర్ల సమావేశంలో నిర్వహించిన అంశాలపై జిల్లాలో వివిధ శాఖల అధికారులతో సమావేశం చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే వెల్ఫేర్ డిపార్ట్మెంట్లైన ఎస్సీ, బీసీ, ట్రైబల్, మైనారిటీ, వివిధ కార్పొరేషన్లు, వికలాంగుల సంక్షేమ శాఖ, శిశు సంక్షేమ శాఖ, డిఆర్డిఏ, మెప్మా, బ్యాంకు అధికారులు తదితర శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ అభివృద్ధి అంశాలపై ప్రణాళికను తయారు చేసే విధంగా చూస్తామన్నారు. జిల్లా అధికారులు వాట్సాప్ గ్రూప్ లో మీరు క్షేత్రస్థాయిలో పర్యటించే పర్యటన వివరాలు పెడుతున్నారని, అలాకాకుండా మీరు క్షేత్రస్థాయిలో పర్యటించిన ప్రదేశాలలో మీరు గమనించిన అంశాలను, సమస్యలను, పరిష్కరించిన సమస్యల గురించి వాట్సాప్ గ్రూప్ నందు పొందుపరిచే విధంగా చూడాలని అన్నారు. మండల, గ్రామస్థాయి అధికారులు క్వాలిటీతో పనిచేయాలన్నారు. మండల, గ్రామస్థాయిలోని చిన్న చిన్న భూ సమస్యలను జిల్లా కేంద్ర కార్యాలయాలకు రాకుండా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించే విధంగా చూడాలన్నారు. ఈ వారం నుండి తహసీల్దార్ కార్యాలయాల తనిఖీలు జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు వారానికి ఒక తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేయాలని, అలాగే జాయింట్ కలెక్టర్ ఆర్టీవో ఆఫీసును తనిఖీ చేయాలని, దీనికి సంబంధించి ఇన్స్పెక్షన్ ప్రొఫార్మా సంబంధిత కార్యాలయాలకు పంపడం జరుగుతుందని తెలిపారు. చుక్కల భూమికి సంబంధించి ప్రజాసేవ పోర్టల్ పెండింగ్ లో ఎన్ని ఉన్నాయో చూసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మండల స్థాయిలో ప్రజాసేవలు వేగవంతం చేయాలని, పెండింగ్ ఉండకుండా చూడాలని తెలిపారు. ఆర్డీవోలు, తాసిల్దార్ కార్యాలయాలకు తనిఖీకి లకు వచ్చినప్పుడు వన్ సర్వే నెంబర్ వన్ ఫైల్ విధానంలో అమలు చేయాలని, వాటిని పరిశీలించడం జరుగుతుందని అన్నారు. స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా జిల్లాలోని అందరూ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సింగల్ యూస్ ప్లాస్టిక్ పై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారొ ఒక పేజీ నోట్ ను జిల్లా పంచాయతీ అధికారికి పంపాలని తెలిపారు. చట్టం ప్రకారం ఏర్పాటు అయిన జిల్లా కమిటీల సమావేశాలను జిల్లాస్థాయిలో నిర్వహించడం జరుగుతున్నవని, అలాగే డివిజన్ స్థాయిలో కమిటీల సమావేశాలను నిర్వహిస్తున్నారో లేదో డివిజన్ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఆ కమిటీలు నిర్వహించే విధంగా చూడాలని, ఆ నిర్వహించిన సమావేశాల మినిట్స్ ను సంబంధిత శాఖల హెచ్ఓడిలకు అందజేసే విధంగా చూడాలని ఆర్డీవోలకు ఆదేశించారు. ఈ ఆఫీస్ అమలు చేసే విషయం గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని జిల్లాలకు, సర్కులర్ మెమో ఇవ్వడం జరిగిందని, మన అనంతపురం జిల్లాలో అన్ని శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఈ ఆఫీస్ 100 శాతం అమలు చేస్తున్నాయని, ఈ విషయంపై జిల్లా యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ అభినందించారు. అలాగే పట్టణ, మండల, గ్రామ ప్రాంతాలలో ఎక్కడా తాగునీటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తొందరలో కలెక్టర్ల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ పథకాల అమలు మరియు ప్రణాళికలను తయారు చేసే విధంగా సిద్ధంగా ఉండాలని జిల్లా అధికారులకు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం నందు ఒకటవ తేదీ పంపిణీ చేయడం జరుగుతున్నదని ఇందులో భాగంగా ఒకటవ తేదీన మొదటి ఒక గంటలో 100 శాతం పెన్షన్ కార్యక్రమాన్ని పూర్తి చేసినటువంటి వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ పెర్ఫార్మెన్స్ సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఏడి హ్యాండ్లూమ్స్ పి. శ్రీనివాసరెడ్డి పామిడి మండల్, పామిడి ఎంపీడీవో కె.తేజోష్ణ, డిస్పస్మెంట్ ఫంక్షనరీలో డిజిటల్ అసిస్టెంట్ కూచివారిపల్లి సెక్రటేరియట్, ఎల్లనూరు మండల్ పి. శ్రీనివాసులు, వార్డ్ అడ్మిన్ సెక్రటరీ, ఎరుకుల వారి వీధి సెక్రటేరియట్, అనంతపురం కార్పొరేషన్ శ్రీమతి టి.జాహ్నవి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ పెర్ఫార్మెన్స్ సర్టిఫికెట్లను అందుకున్నారు.

– ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పిడి సైలజ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డ్వామా పీడీ సలీమ్ భాష, డిటిసి వీర్రాజు, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిఈఓ ప్రసాద్ బాబు, సర్వే ఏడి రూప్ల నాయక్, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, ఎల్డిఎం నర్సింగరావు, డిపిఓ నాగరాజు నాయుడు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, డీసీఓ అరుణకుమారి, హార్టికల్చర్ డీడీ నరసింహారావు, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## – జిల్లా కలెక్టరేట్ ఎదుట ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర దక్కక నష్టపోతున్నారని, ప్రభుత్వం వెంటనే గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కమిటి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు తరిమెల నాగరాజు, చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్, రబీలో రైతులు సాగు చేసిన మిరప, పత్తి, సీడ్ జొన్న, పప్పుశెనగ దిగుబడులు, ధరల పరిస్థితులపై ఈనెల 7 నుంచి 10 వరకు రైతు సంఘం ఆధ్వర్యంలో ఉరవకొండ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు రైతులతో కలసి పాదయాత్ర నిర్వహించామన్నారు. ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండల్లాల్లో పాదయాత్రలతో రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించి.. పెట్టుబడులు... నష్టాలను అడిగి తెలుసుకున్నామన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, గత సంవత్సరం ఇదే సీజను ఉన్న ధరలో ఈ సంవత్సరం 25శాతం 32శాతం వరకు తగ్గిపోయిందన్నారు. మిరప, పప్పుశెనగ పంట జిల్లా గొడౌన్‌లే కాకుండా కర్నాటక గొడౌన్‌లలో నిండుగా ఉందని, అయితే ధరలు పడిపోవడంతో వాటిని నివారించడంలో జిల్లా వ్యవసాయాధికారులు, ఉద్యానశాఖ, మార్క్‌ఫెడ్ అధికారులు గ్రామాలల్లో పర్యటించి పరిస్థితిని ప్రభుత్వానికి రైతుల పరిస్థితిని వివరించి ఆదుకునే చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా



ప్రభుత్వం స్పందించి పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం స్పందనలో అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రామి రెడ్డి ,ఆర్‌వి నాయుడు, ప్రకాష్ రెడ్డి ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి ,కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి ,మహిళా సంఘం రాష్ట్ర నాయకులు సావిత్రి, రైతుసంఘం జిల్లా నాయకులు వి శివారెడ్డి ,విరుపాక్షి ,మధుసూదన్ నాయుడు, రాజారామ్ రెడ్డి ,బిహెచ్ రాయుడు ,దస్తగిరి చెన్నారెడ్డి ,సంజీవరెడ్డి ,వెంకట కొండ శ్రీనివాసులు ,కొండారెడ్డి ,రమీజా, రాము ,నాగమ్మ, రామకృష్ణ, విశ్వనాథ వివిధ మండలాల రైతులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ తరలింపుపై చిత్తశుద్ధితో కృషిచేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

## – వైసీపీ నాయకుల కుట్రలు బద్దలు కొడతాం – ఫీజు పోరు పేరుతో వైసీపీ డ్రామా

## – తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఫీజు పేరుతో వైసీపీ డ్రామాను విద్యార్థులు గమనించాలని తెలుగుదేశం పార్టీ నాయ కులు వడ్డే సిమెంట్ పోలన్న తెలిపారు. సోమవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిమెంట్ పోలన్న మాట్లాడుతూ.. నగరంలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ఎప్పటికప్పుడు పరిష్కారం చూపుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముందుకెళ్తున్నారన్నారు. అసెంబ్లీ సమావేశాలలో డంపింగ్ యార్డ్, నడిమివంక గోడల నిర్మాణం గురించి ప్రస్తావించి అనంత ప్రజల హృదయాలను తాకిన వ్యక్తిగా ఎమ్మెల్యే దగ్గుపాటి నిలవడం జరిగిందన్నారు. డంపింగ్ యార్డ్ పై చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలిసి వైసిపి నాయకులు కుట్రలు, కుతంత్రాలు పన్నడం దుర్మార్గం అన్నారు. వైసీపీ పాలనలో డంపింగ్ యార్డ్ ఎందుకు తరలించలేకపోయారో నగర ప్రజలకు క్షమాపణలు కోరాలని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించకుండా విద్యార్థులను మోసం చేసి నేడు అధికారం కోల్పోయి విద్యార్థులను వాడుకొని ఫీజు పోరు పేరుతో డ్రామా ఆడటం అందరికి అర్థం అవుతుందన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నిత్యం ప్రెస్ మీట్ లు పెట్టి అపద్ధాలు చెప్పడం మానుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఎప్పటికీ వైసీపీ పార్టీ అధికారంలోకి రాదన్నారు. ప్రజలు వైసీపీ పార్టీని నమ్మే పరిస్థితులలో లేరన్నారు. ఎంఎల్సీ స్థానాలలో బీసీలకు పెద్దపీట వేసి మరోసారి తెలుగుదేశం పార్టీ.. బీసీల పార్టీ అని నిరూపితమైందన్నారు.



## పెండింగ్ వేతనాలు వెంటనే మంజూరు చేయాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా సర్వజన ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుద్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే మంజూరు చేయాలని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ నాయకులు చిరంజీవి ,మనోహర్ ,వెంకటేష్ మాట్లాడుతూ కార్మికులకు గత నాలుగు నెలల నుండి వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ కార్మికుల ఖాతాలో జమ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు కార్మికులకు రూ. 26 వేలు వేతనం ఇవ్వాలన్నారు. ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లమ్మ ,భార్గవి, లక్ష్మి,పామిద,అంజలి,లక్ష్మీదేవి,శివ పాల్గొన్నారు.

## పని ప్రాంతాల్లో ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కల్పించరా ? : సీపీఐ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు అధికారులు కనీస వసతులు కల్పించకపోతే ఎండ వేడిమికి వడదెబ్బకు గురయ్యే ప్రమాదముందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం అనంతపురము రూరల్ మండలం కందుకూరు గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణం రెడ్డి పల్లిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి, సిపిఐ రాప్తాడు నియోజకవర్గం పి రామకృష్ణ పరిశీలించి కూలీలను స్వయంగా కలుసుకొని సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు నెలల తరబడి బిల్లులు పెండింగ్ పెడితే కూలీలకు కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. పని ప్రాంతాల్లో కూలీలకు పనిముట్లు మజ్జిగ మంచినీరు సౌకర్యం ఎండ నుండి ఉపశమనం పొందడానికి నీడ సౌకర్యం కల్పించాలని, పని చేసేటప్పుడు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగిన ప్రథమ చికిత్స చేసుకోవడానికి ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో లేకుండా పనులు కల్పించడం చాలా బాధాకరమన్నారు. కూలీలకు కొలతలతో నిమిత్తం లేకుండా పని గంటలు కేటాయించి రూ. 700 వేతనం 200 రోజులు పనిదినాలు కల్పించాలని, తక్షణమే ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికుల నియోజకవర్గ నాయకులు రెడ్డప్ప, సిపిఐ నాయకులు రామాంజనేయులు, రైతు సంఘం నాయకులు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి నారా లోకేష్

కదిరి, మేజర్ న్యూస్ : ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి లక్ష్మీనారసింహుడి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను సమర్పించారు. అందులో భాగంగా మొట్టమొదటిసారిగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు పాల్గొన్న మంత్రి నారా లోకేష్ కు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగుల్ల వద్ద మంత్రి లోకేష్ ఘనస్వాగతం పలికారు. కదిరి పట్టణంలో మంత్రి కాన్వాయ్ పై పూల వర్షం కురిపించారు. అనంతరం ఆలయం వద్దకు చేరుకున్న మంత్రికి ఆలయ ప్రధాన అర్చకులు ఏ వి నరసింహచార్యులు, ఏవి పార్థసారథి ఆచార్యులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఆలయంలోని రంగనాయక మండపం వద్ద స్వామివారి ప్రత్యేక పూజలు మంత్రి నారా లోకేష్, మంత్రి అనగాని సత్యప్రసాద్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ లు పాల్గొనడం జరిగింది. పూజా కార్యక్రమం అనంతరం మంత్రులకు ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని బహూకరించి, అక్షింతలు వేసి ఆశీర్వచనాలు పలికారు. అనంతరం మంత్రి నారా లోకేష్ స్వామివారి కల్యాణ వేదిక వద్దకు చేరుకొని స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. ఆపై మంత్రి నారా లోకేష్ తిరుగు ప్రయాణమయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు పాల్గొన్న వారిలో ఉన్నారు. కాగా మంత్రుల రాక సందర్భంగా కదిరి పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా కదిరి డిఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. స్వామివారి కల్యాణోత్సవం మూసే వరకు పట్టణం లోకి పెద్ద పెద్ద వాహనాలను అనుమతించలేదు.

## ఐసీడీఎస్ పీడీగా నాగమణి బాధ్యతల స్వీకరణ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం ఐసీడీఎస్ పీడీగా నాగమణి సోమవారం స్థానిక జిల్లా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కర్నూలు జిల్లా మంత్రాలయం సీడీపీఓగా పని చేసిన ఆమె.. ఏపీడీగా పదోన్నతి లభించింది. అనంతపురం ఐసీడీఎస్ రెగ్యులర్ పీడీగా ప్రభుత్వం నియమించింది దీంతో ఆమె సోమవారం బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించగా..ఆమెకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఐసీడీఎస్ జిల్లా కార్యాలయంలోని తన ఛాంబర్ కు వచ్చారు. ఆమెను సీనియర్ అసిస్టెంట్లు ధనలక్ష్మి, బాబా నూరుద్దీన్, డీసీపీఓ మంజునాథ్, సోషల్ కౌన్సిలర్లు వెంకట్, రమాదేవి, డీవీసీ లీగల్ కౌన్సిలర్ నర్మద, డీఈఓ గీత పీడీని మర్యాదపూర్వకంగా కలిశారు. బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన ప్రజలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: కదిరి పట్టణంలో లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామి వారికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడానికి మంత్రి హెూదాలో మండలంలోకి ప్రథమంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రావడంతో మండల వ్యాప్తంగా గల తెలుగుదేశం శ్రేణులు మలక వేముల క్రాస్ లో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. మధ్యాహ్నం నుండి చుట్టు పక్క ప్రాంతాలు మండల వ్యాప్తంగా గల తెలుగుదేశం నాయకులు చేరుకోవడంతో ఆ ప్రాంతం జనంతో కిక్కిరిసి పోయింది. మంత్రి నారా లోకేష్ కాన్వాయ్ రాగానే ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పూలవాన కురిపిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుల తోపాటు ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్ఐసీ ఏజెంట్ల సమస్యలపై ఎంపీకి విజ్ఞప్తి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలను పరిష్కరించాలని భారతీయ జీవిత భీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫి) ఆధ్వర్యంలో హిందూపురము ఎంపీ బికె పార్థసారథిని సోమవారం ఆయన నివాసంలో కలసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా లియఫి సభ్యులు మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద భీమారంగ సంస్థ ఎల్ఐసి అన్నారు. సంస్థను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏజెంట్లను కమిషన్ పెంచాలని, పాలసీదారులకు పెనుభారంగా మారిన జీఎస్టీ ఎత్తివేయాలని, భోనస్ పెంచాలని, ఏజెంట్లకు ఇస్తున్న గ్రాట్యూటి పెంచాలని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అనువుగా ఉండేటట్లు లక్షల రూపాయిలు భీమా పాలసీలను పునరుద్దరించాలని, డైరెక్ట్ ఏజెంట్స్‌కు ఇన్సెంటివ్స్ ఇవ్వాలని గత ఆరు నెలల నుండి ఎల్ఐసి ఉద్యోగులు ఆందోళనలు నిర్వహిస్తున్నామని ఎంపీకీ వివరించారు. ఎల్ఐసికి యాజమన్యంకు నిరసనగా ఈనెల 19న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జెఏసి ఆధ్వర్యంలో లక్షలాది ఏజెంట్లతో ధర్నా నిర్వహిస్తున్నట్లు, ఈ ధర్నాకు మద్దతు ఇవ్వాలని ఎంపీను వారు కోరారు. పార్లమెంట్‌లో ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలను చర్చించి పరిష్కారానికి కృషి చేయాలని



ఎంపీని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లియాఫి కడప డివిజన్ గౌరవ అధ్యక్షులు ఎస్.తిరుతపయ్య, ప్రధాన కార్యదర్శి కె.వెంకటేసులు, సీనియర్ ఏజెంట్స్ ఏ.వెంకటనాయుడు, ఎం. వేణుగోపాల్, ఈ.మల్లికార్జునరెడ్డి, బాలం భాస్కర్, జి.శ్రీనివాసులు, నరేంద్ర, మధు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

### – కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఉపాధి హామీ పథకం, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, ఎంఎస్ఎంఈ సర్వే, పి4 సర్వే, తదితర అంశాలపై డ్వామా పిడి, డిఎల్డిఓలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ లు, ఏపీడీలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్లకు సంబంధించి 1,901 మంజూరు కాగా, 210 పెండింగ్ ఉన్నాయని, బీటీ రోడ్లకు సంబంధించి 9 మంజూరు కాగా, 3 పెండింగ్ ఉన్నాయని, వాటిని వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. సిసి డ్రైన్స్ కి సంబంధించి 470 మంజూరవగా, 182 గ్రౌండింగ్ కాగా, మిగిలిన వాటిని గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. పశువుల షెడ్లకు సంబంధించి 1,737 మంజూరు కాగా, 492 పెండింగ్ ఉన్నాయని, వాటిని ఏర్పాటు చేయాలన్నారు. పశుగ్రాసం పెంచడానికి సంబంధించి 1,000 ఎకరాలలో చేపట్టాలని లక్ష్యం విధించగా, ఇప్పటివరకు 31 శాతం లక్ష్యం పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన వాటికి మంజూరులు తీసుకొని లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. పల్లె వనాలకు సంబంధించి 31 చేపట్టాల్సి ఉందని, వాటిని ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ఖాళీగా ఉన్న 72 ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మేట్లను వారం రోజుల్లో నియమించాలన్నారు. లేబర్ బడ్జెట్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఫారంపాండ్ పనులకు సంబంధించి 8,670 లక్ష్యం విధించగా, ఇప్పటివరకు 5,341 పూర్తి కావడం జరిగిందని, మిగిలిన వాటికి మంజూరులు తీసుకుని పనులను గ్రౌండింగ్ చేయాలన్నారు. 7,862 వ్యక్తిగత ఇంకుడు గుంతలు చేపట్టాలని లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు 5,320 ఇంకుడు గుంతలు పూర్తి కావడం జరిగిందని, మిగిలిన లక్ష్యాన్ని మార్చి 15 లోపు పూర్తిచేసేలా చూడాలన్నారు. అమృత్, మినీ అమృత్ సరోవర్ పనులకు సంబంధించి 763 మంజూరు కాగా, 396 పూర్తి కావడం జరిగిందని, మిగిలినవి వారంలోపు గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ కు సంబంధించి 400 మంజూరు కాగా, 354 పూర్తిగా కావడం జరిగిందని, మిగిలినవి 46 గ్రౌండ్ కావాలని ఆదేశించారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి సర్వే, ఎనర్జీ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, వార్డు ఎనర్జీ అసిస్టెంట్లు, తదితరులు తక్కువగా అటెండెన్స్ నమోదు చేస్తున్నారని, సచివాలయ ఉద్యోగులు ప్రతిరోజు పూర్తిగా బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీ సేవా సర్వీసెస్, చిల్డ్రన్ వితౌట్ ఆధార్ కు సంబంధించి పెండింగ్ పూర్తి కావాలన్నారు. ఎంఎస్ఎంఈ సర్వేకు సంబంధించి పెండింగ్ ఉన్న 21,883 మంది సర్వే వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పి4 సర్వేకు సంబంధించి పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, తదితరులు పాల్గొన్నారు.















# యువత పోరుకు తరలిరండి

**– వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు గంగులకుంట కేశవరెడ్డి**




తాడిపత్రి మేజర్ న్యూస్ : వైయస్సార్సీపి పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 12వ న అనంతరం జిల్లాలో చేపడుతున్న యువత పోరు కార్యక్రమానికి తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా తరలిరావాలని వైయస్సార్సీపి పార్టీ గంగులకుంట కేశవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని జెడ్పీ కార్యాలయం నుంచి ' యువత పోరు ' భారీ ర్యాలీగా కలెక్టరేట్ వరకు జరుగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులకు నిరుద్యోగ యువతకు తోడుగా వైఎస్ఆర్సిపి పార్టీ నిలుస్తుందని తెలిపారు. వైయస్ జగన్ పాలనలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుడితే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ చేస్తున్న 'యువత పోరు'లో అందరూ భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు.

# పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తానని టిడిపి నేత మోసం

**– జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన దళితులు – న్యాయం చేయాలని వేడుకోలు**





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయిస్తానంటూ దళితులను ఓ టీడీపీ నేత మోసం చేసిన సంఘటన అనంతపురం జిల్లాలో వెలుగు చూసింది. అనంతపురంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జగదీష్ ని బాధితులు కలవడంతో ఈ ఘరానా మోసం బయటపడింది. రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలానికి చెందిన పెద్ద సద్దానప్ప, చిన్న సద్దానప్ప, వన్నూరమ్మకు జాతీయ రహదారికి సమీపంలో ఐదు ఎకరాల పొలం ఉంది. అయితే మానవ హక్కుల సంఘం నేతగా టిడిపి నాయకుడిగా చెప్పుకునే పడమర నాగేంద్ర అనే వ్యక్తి వారి వద్దకు వెళ్లి పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తానంటూ నమ్మబలికాడు. దీంతో కొంత స్థలాన్ని విక్రయించి 61 లక్షల రూపాయల వరకు ఇచ్చారు. ఆ తర్వాత మీ పిల్లలకి ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మరో 20 లక్షలు తీసుకున్నాడు. రెండేళ్లయినా డబ్బు తీసుకొని ఉద్యోగాలు ఇవ్వకుండా, అలాగే పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయకుండా జాప్యం చేస్తుండటంతో వారు నిలదీశారు. దీనికి సమాధానం చెప్పకపోగా దళితులపైనే పడమల నాగేంద్ర కేసులు పెట్టించాడు. ఇవాళ జిల్లా ఎస్పీని కలిసి బాధితులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. నిందితుడు పడమల నాగేంద్ర గతంలో కూడా ఇలాంటి మోసాలు చేశాడని అతనిపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకుడు హరి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారి తరఫున పోరాటం ఉంటుందని ఆయన హెచ్చరించారు.